Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కాదే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 27 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 24 - 7 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 స్థాపితం : 2015

## ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో చర్చకు తేదీ ఖరారు





**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఈనెల 29న పార్లమెంటులో ప్రత్యేక చర్చ జరగనుంది. 16 గంటలసేపు చర్చ జరిపేందుకు పార్లమెంట్ బిజినెస్ అడ్వయి జరీ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. కీలకమైన 'ఆపరేషన్ సిందూర్' అంశంపై ప్రధాన మంత్రి ఉభయ సభలు, దేశాన్ని ఉద్దేశించి మాట్లాడాలని విప క్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడే అవకాశం ఉందని తెలుస్తోంది. తన జోక్యంతోనే ఇండియా–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించుకోవడంతో విపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. అసలు ఎలాంటి ఒప్పందం జరిగిందని ప్రశ్నిస్తున్నాయి.

**ట్రంప్ 25 సార్లు చెప్పారు : రాహుల్**

భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని ట్రంప్ ఇప్పటివరకూ 25 సార్లు చెప్పారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని పార్లమెంటు ప్రాంగణంలో బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. దేశ భక్తులమని చెప్పుకుంటున్న వారు సమాధానం చెప్పకుండా తప్పించుకుని తిరుగుతున్నారని, ప్రధాని దీనిపై కనీసం ఒక్క ప్రకటనా చేయలేదని అన్నారు. 'ఇది తన పనేనని ప్రకటన చేయడానికి ట్రంప్ ఎవరు? ఇది ఆయన పని కాదు. ప్రధాని ఇంతవరకూ స్పందించకపోవడం వాస్తవం' అని పేర్కొన్నారు.

## సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి : సీఎం చంద్రబాబు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1991లో ఆర్థిక సంస్కరణలు,..1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ (బుధవారం జులై 23) విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ – యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారంగా ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**ఇండియాను వ్యాపార పరంగా విస్మరించలేరు..**

'నేను జనవరిలో అబ్దులా బిన్‌ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇస్టోపియాను తీసుకు వచ్చారు. డిఫరెంట్‌గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. 1.1 కోట్ల మంది యూఏఈ జనాభాలో 40 శాతం మంది ఇండియన్స్. వారి ద్వారా కూడా యూఏఈలో అభివృద్ధి జరుగుతుంది. మనకు అక్కడ అవకాశాలు వస్తున్నాయి. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

**ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్**

'2024 నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఏఈకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం. జనవరి 1వ తేదీ నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఏపీ నుంచి పనిచేస్తుంది. 575 సర్వీసులు ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇస్తున్నాం ఆగష్టు 15వ తేదీ నాటికి ఈ సంఖ్య 100శాతానికి చేరుతుంది. మీరు ఇండియాలో పెట్టుబడులు పెడితే అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తాం. మీరు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుంది. రాష్ట్రంలో పేదలను పైకి తెచ్చేందుకు పీ4ను తీసుకువచ్చాం. వందశాతం పేదరిక నిర్మూలనే మా లక్ష్యం... దుబాయ్, యూఏఈ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా బాగా పనిచేశాయి. లులూకు ఎంతో డిమాండ్ ఉందని...వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి కాకముందు లులూ నిర్వాహకులని ఏపీకి రావాలని ఐదుసార్లు కోరానని... వారు నన్ను కొచ్చి వచ్చి షాపింగ్ మాల్ చూడాలని అడిగారు' అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

**హైపర్ మాల్ పెట్టాలి..**

'విశాఖపట్నంతో పాటు విజయవాడ, అమరావతిలో కూడా హైపర్ మాల్ పెట్టాలని అడుగుతున్నా. సంపద సృష్టిలో పెట్టుబడి దారుల పాత్ర ఎంతో ముఖ్యం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా నినాదం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ నినాదం. ఏపీకి యూనిక్ అడ్వాంటేజ్‌లు ఉన్నాయి. 1000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను రైల్వే ద్వారా కలిపేది విజయవాడ మాత్రమే. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన పోర్టుల ద్వారా కనెక్ట్ కావాలని అనుకుంటున్నాయి. ఏ ఇతర రాష్ట్రాలు పెట్టుబడిదారులకు ఇంత బలాన్ని ఇవ్వలేదు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ, పోర్టులు ఉండటం అమ్మోనియా, గ్రీన్ ఎనర్జీలకు ఎంతో కీలకం అవుతాయి. మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీ నుంచి వస్తుంది. పాపికొండలు, అరకు వ్యాలీ, లంబసింగి లాంటి ప్రాంతాలు మదనపల్లి, అనేక దేవాలయాలు రాష్ట్రంలో ఉన్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి మక్కా వరకూ నేరుగా విమానం పంపుతాం. కమర్షియల్, హస్పిటాలిటీ, టూరిజంలలో అనేక ఉపయోగాలు ఉన్నాయి. త్వరలోనే విశాఖకు గూగుల్ వస్తుందని.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటాసెంటర్ పెడుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తవ్వకాలలో బయటపడిన పంచముఖి శివలింగం

**ఉత్తరప్రదేశ్ :** బదౌన్ జిల్లాలోని దతగంజ్ ప్రాంతంలో ఒక చెరువు తవ్వుతుండగా పంచముఖి శివలింగం బయటపడింది. పోలీసుల సమాచారం ప్రకారం, దతగంజ్ తహసీల్‌లోని సారాయ్ పిపరియా గ్రామంలో చెరువు తవ్వుతుండగా దాదాపు ఆరు అడుగుల లోతులో కనిపించిన ఈ పంచముఖి శివలింగం పాలరాయి రాయితో తయారైనట్లు తెలుస్తోంది. స్థానిక బ్రహ్మదేవ్ ఆలయ పూజారి మహంత్ పరమాత్మ దాస్ మహారాజ్ మాట్లాడుతూ.. ఈ శివలింగం సుమారు 300 సంవత్సరాల పురాతనమైనదై ఉండొచ్చని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని శివలింగాన్ని దర్శించుకుంటున్నారు. అక్కడి వారికి ఇప్పుడు శ్రావణ మాసం కావడంతో పంచముఖి శివలింగానికి భక్తులు పూజలు చేస్తున్నారు. శివ భక్తులు భారీగా అక్కడికి చేరుకుని పూజలు చేపట్టారు. శివలింగం ఎంత పురాతనమైందో తెలుసుకోవడానికి పురావస్తు శాఖ దర్యాప్తు చేస్తుందని దత్తగంజ్ ఉప జిల్లా మేజిస్ట్రేట్ ధర్మేంద్ర కుమార్ సింగ్ తెలిపారు.




భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పోలీసు, రెవెన్యూ బృందాలు మోహరించాయి. 'నర్మదా బచావో అభియాన్'కు చెందిన శిప్రా పాఠక్ అనే వ్యక్తి మాట్లాడుతూ, శివలింగం లభ్యమైన ఆ ప్రదేశంలో శివునికి దేవాలయాన్ని నిర్మించాలనుకుంటున్నట్లు చెప్పారు.

## ఏఐతో ఉద్యోగాలు.. మంత్రి లోకేష్ కీలక వ్యాఖ్యలు




**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మన మిత్ర ద్వారా మెరుగైన సేవలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. గతంలో ఎయిర్‌పోర్ట్ ఎలా ఒక ప్రాంతం రూపురేఖలు మార్చిందో చూశామని తెలిపారు. తెలంగాణ జీడీపీలో ఎయిర్‌పోర్ట్ వల్ల ఆదాయం 17 శాతం నుంచి 18శాతానికి పెరిగిందని వివరించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ఇవాళ (బుధవారం, జులై 23) విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్– యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై మంత్రి నారా లోకేష్ ఈ సదస్సులో ప్రసంగించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో గేమ్ చేంజర్ అవుతుందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఎవ్వరూ క్వాంటమ్ గురించి మాట్లాడనప్పుడు తాము క్వాంటమ్ యూజ్ కేసుల గురించి మాట్లాడుతున్నామని తెలిపారు. ఏఐ మంత్రిని కలిగి ఉన్నా మొదటి దేశం యూఏఈ అని వెల్లడించారు. ఏపీ ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకుని హ్యాకథాన్‌లు నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని కొంతమందిలో ఆందోళన ఉందని.. అయితే పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలు తెచ్చిందని అన్నారు. అలా ఏఐ కూడా చాలా ఉద్యోగాలు తెస్తోందని.. ఏఐ మనకు వే ఆఫ్ లైఫ్ అని చెప్పారు. దీన్ని బేసిక్ డ్రాఫ్టింగ్‌కు వాడతానని చెప్పుకొచ్చారు లోకేశ్. ఈ సమావేశం సారాంశాన్ని సమ్మరైజ్ చేయడానికి ఏఐని ఉపయోగిస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## ఐపీఎస్ అధికారి సంజయ్ బెయిల్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ ఎన్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టులో జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఏపీ హైకోర్టు 49 పేజీలతో ముం దస్తు బెయిల్ ఇస్తూ తీర్పు ఇవ్వడంపై ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఏపీ హైకోర్టు సంజయ్ ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలోనే మొత్తం విచారణ జరిపినట్లుగా ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఒప్పంద పత్రం, ఇన్‌వాయిస్‌లను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణ జులై 30వ తేదీకి వాయిదా వేసింది. అయితే అవినీతి జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా.. వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా ఎన్ సంజయ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిందంటూ ఏపీ ప్రభుత్వ తరఫున ఏఎస్‌జీ ఎస్వీ రాజు.. జస్టిస్ అమా నుల్లా దృష్టికి తీసుకు వెళ్లారు. అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్‌గా ఎన్ సంజయ్ పని చేశారు. ఆ సమయంలో ఆయన అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ప్రభుత్వం కేసు నమోదు చేసింది. దీంతో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆయన ఆశ్ర యించారు. ఆ క్రమంలో ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిని సవాల్ చేస్తూ.. సుప్రీం కోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టుపై విధంగా స్పందించింది.




## టీటీడీలో అన్యమత ఉద్యోగుల లెక్క తేలుస్తాం : టిటిడి బోర్డు నిర్ణయం



**తిరుమల, (రాజధాని వార్తలు):** 'టీటీడీలో అన్యమత ఉద్యోగుల విషయంలో కఠినంగా ఉన్నాం. గుర్తించేందుకు ప్రత్యేకంగా కమిటీ వేశాం..లెక్కలు తీస్తున్నాం. టీటీడీ విజిలెన్స్ వద్ద అన్యమత ఉద్యోగుల వివరాలున్నాయి....విచారిస్తున్నారు. గతంలో అన్యమత ఉద్యోగులపై ఎలాంటి నిఘా లేదు. కొత్త బోర్డు ఏర్పాటైన తర్వాత గట్టిగా వ్యవహరిస్తున్నాం.' అని టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఆ వివరాలను చైర్మన్, ఈవో బోర్డు సభ్యులతో కలిసి మీడియాకు తెలిపారు. 'అన్యమత ఉద్యోగులకు వీఆర్‌ఎస్ అవకాశం ఇచ్చాం. ఇప్పటికే కొందరు ముందుకు వచ్చారు. గతంలో కొంతమందికి ఇంక్రిమెంట్లు కట్ చేశారు. అయినప్పటికీ కొందరు నిబంధనలు ఉల్లంఘిస్తూనే ఉన్నారు. విచారణలో తేలితే వారిని సస్పెండ్ చేస్తున్నాం' అని తెలిపారు. కాగా, ఆలయానికి సంబంధంలేని టీటీడీ పరిధిలోని ఆస్పత్రులు, విద్యాసంస్థల్లోకి అన్యమత ఉద్యోగులను బదిలీ చేసే అంశాన్ని పరిశీలించాలని ప్రభుత్వం సూచించిందని చైర్మన్, ఈవో తెలిపారు. ఇటీవల దేవాదాయశాఖ మంత్రితోనూ ఇదే అంశంపై చర్చించామన్నారు. ఇది సున్నితమై అంశం, ప్రతి ఉద్యోగి ఇంటికి వెళ్లి తనిఖీ చేయడం సాధ్యం కాదని, అన్యమతస్తులని సమాచారం అందిన వెంటనే విజిలెన్స్ విచారణకు ఆదేశించి నిజ మని తేలితే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కాగా అనమత్య ఉద్యోగులు ఖచ్చితంగా ఎంతమంది ఉన్నారనే సంఖ్య లేదన్నారు. 2018లో కొంత మంది అన్యమత ఉద్యోగులను తొలగించేందుకు నోటీసులు ఇవ్వగా కోర్టు నుంచి వారు స్టే తీసుకువచ్చారని, వారిలో 20 మంది పదవీ విరమణ చేశారని తెలిపారు. మరో 22 మంది అధికారికంగా ఉన్నారన్నారు. ఇక, ప్రభుత్వానికి కామన్ గుడ్ ఫండ్ పెంచే అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, సీఎంతో చర్చించిన తర్వాత నిర్ణయాలు తీసుకుంటామని ఓ ప్రశ్నకు బదులిచ్చారు. ఏఐ ద్వారా త్వరితగతిన దర్శనం చేయించేందుకు ఇప్పటికే గూగుల్, టీసీఎస్ సంస్థలు అధ్యయనం చేస్తున్నాయన్నారు.

# భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా కాసా శ్రీనివాసులు



**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులుగా కాసా శ్రీనివాసులు అను నన్ను ఎన్నుకోవడానికి సహకరించిన ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలకు, ఎన్ను కున్న జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశధర్ రెడ్డికి, రాష్ట్ర నాయ కులకు, మనస్సు పూర్తిగా ఆయన మంగళవారం ధన్యవాద ములు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాబడిన నన్ను చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బూదారపు బాలాజీ ఆధ్వ ర్యంలో బుచ్చిరెడ్డిపాలెంలోని మా స్వగృహం నందు శాలువా కప్పి పూలమాలవేసి అభినందించి స్వీట్లు పంపిణీ చేసి ఆయ నను అభినందించారు. చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బూద రపు బాలాజీ మాట్లాడుతూ చిన్నతనం నుండి నమ్ముకున్న సిద్ధాంతం కోసం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నటువంటి కాసా శ్రీనివాసుని జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకో వడం ఆనందాయకమన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపా ధ్యక్షులు కాసా శ్రీనివాసులు మాట్లాడుతూ నేను రాష్ట్రీయ సేవక్ సంఘ్‌లో పనిచేసే విద్యార్థి దశలో ఏబీవీపీ లో ఎన్నో పోరాటాలు చేసి, భారతీయ జనతా పార్టీలో వార్డు కమిటీ మెంబర్‌గా, వార్డు కమిటీ ప్రధాన కార్యదర్శిగా, వార్డు కమిటీ అధ్యక్షులుగా, నగర ప్రధాన కార్యదర్శిగా, నగర అధ్యక్షులుగా, మండల ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా రెండుసార్లు పనిచేసే ఇప్పుడు నన్ను జిల్లా ఉ పాధ్యక్షుడుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజా సేవ చేస్తూ పార్టీ ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేశాను. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బూత్ కమిటీలు బలోపితం చేస్తూ రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం ఉధృతం చేస్తూ బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమితో కలిపి భారతీయ జనతా పార్టీ సత్తా చూపించే విధంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం బిజెపి అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, చేనేత ఐక్య వేదిక సభ్యులు సోమ గోపాలు, చంద్ర, చిలక వెంకటేశ్వర్లు, బైన మాధవయ్య, ఇష్టంశెట్టి సుబ్బయ్య మరికొందరు పాల్గొన్నారు.

# హైస్కూలులో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించిన మంచు లక్ష్మి






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మంచు లక్ష్మి సారధ్యంలోని టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ సహకారంతో ఏర్పాటు. జిల్లాలోని 12 స్కూళ్లలో డిజిటల్ క్లాస్ రూములు ఏర్పాటు చేసిన టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ. ఒక్కో స్కూలులో రూ.2 లక్షల చొప్పున నిధులతో టీవీ తదితర సౌకర్యాల కల్పన. నెల్లూరు నగరం కోటమిట్టలోని కృష్ణమందిరం మున్సిపల్ మున్సిపల్ ప్రైమరీ స్కూలు ప్రాంగణం వేదికగా అన్ని స్కూళ్లలోని క్లాస్ రూములను ప్రారంభించిన టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ ఫౌండర్, సినీనటి మంచు లక్ష్మి. ప్రారంభోత్సవ కార్యక్ర మంలో మంచు లక్ష్మితో కలిసి పాల్గొన్న సర్వేపల్లి టీడీపీ సమన్వ యకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి, నెల్లూరు డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, డీఈఓ బాలాజీ తదితరులు ముత్తుకూరులోని ఈదూరు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ హైస్కూలులో డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు సహకరించిన మంచు లక్ష్మికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసి ఆమెకు ఆత్మీయ సత్కారం చేసిన రాజగోపాల్ రెడ్డి, శృతి.

# జిల్లా కలెక్టర్ పర్యటన

**దర్శి, (రాజధాని వార్తలు):** ముండ్లమూరు మండలం పూరిమెట్ల, కెల్లంపల్లి గ్రామాలలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా పర్యటిం చారు. క్లాప్ మిత్ర వర్కర్స్‌తో మాట్లాడి చెత్త సేకరణ, పి4, బంగారు బాల్యం పథకాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# కోవూరు చక్కెర కర్మాగారాన్ని పరిలించిన రాష్ట్ర భారీ పరిశ్రమలు మంత్రి టీ జె భరత్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కోవూరు మండలం పోతిరెడ్డి పాలెంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం నెల్లూరు చేరుకున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కలసి కోవూరు షుగర్ ఫ్యాక్టరీని సందర్శిం చారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ స్థితిగతులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మంత్రికి వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలను చెల్లించేందుకు నిర్ణయించిందని ఆమె వివరించారు. ఈ మేరకు ఫ్యాక్టరీ స్థలాన్ని ఏపీఐఐసీకి అప్పగించి ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనలకు కృషి చేయాలని ఆమె మంత్రికి విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల స్థాపనతో కోవూరు నియో జకవర్గ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తులపై మంత్రి



సానుకూలంగా స్పందించారు. తప్పకుండా స్థానికంగా పరిశ్ర మలు తెచ్చేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

# గిరిజన విద్యార్థులతో పొట్లూరి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆదివాసి గిరిజన బిడ్డలతో యానా దుల హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివా సులు పాల్గొన్నారు. తోటపల్లి గూడూరు మండలం నరుకూరు పంచాయతీలోని నరుకూరు గిరిజన సంఘంలో సింహపురి వైద్య సేవా సమితి సహకారంతో జయభారత్ హాస్పిటల్ ఆధ్వర్యములో జరుగుతున్న బాలసంస్కార కేంద్రం సాయం బడి గిరిజన బాల బాలికలతో యానాధుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు పాల్గొని గిరిజన బిడ్డలను అభినందిం చారు. గిరిజన బిడ్డలు బాగా చదువుకొని అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు.

# మూడు కోట్లతో బాలికల హాస్టల్ త్వరగా పనులు చేసేలా చర్యలు

## - సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి







**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలులో శిథిలావస్థకు చేరు కున్న బాలికల హాస్టల్ భవనంను మూడు కోట్ల రూపాయలతో నిర్మిస్తామని అందుకు అనుమతులు కూడా వచ్చాయని జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి తెలిపారు. మంగళవారం మనుబో లులోని ప్రభుత్వ బాలికల బాలుర వసతి గృహాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి టిఫిన్ స్వయంగా తిని నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు. వసతులు ఎలా ఉన్నాయో పరిశీలిం చారు. ఆమె మాట్లాడుతూ ఇటీవల జిల్లాలోని అన్ని హాస్టల్ భవనా లకు మరమ్మత్తులు చేయించామని ఇంకా వైట్ వాష్ చేయిం చవలసి ఉందన్నారు. జిల్లాలో హాస్టల్లో 60 శాతం మంది మాత్రమే విద్యార్థులు ఉన్నారని ఇంకా 40 శాతం విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచు కోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి శు భ్రంగా ఉండాలన్నారు. నెల నెల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలని సూచించారు. వారి బరువులను ఎత్తులను రికార్డ్ చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు అన్ని వసతులు కల్పిం చామని వచ్చే మార్చిలో జరిగే పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతను సాధిం చాలన్నారు. తగిన సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్డబ్ల్యుఓ సుధామణి వార్డెన్లు మహేశ్వరి అనిత సిబ్బంది రాధమ్మ లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

# విశ్వనాధునికి ప్రత్యేక పూజలు

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న విశ్వనాథ స్వామి వారికి ఈరోజు సోమ వారం సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమాల్లో స్వామివారికి పంచా మృతాలతో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా చలమల సుబ్రహ్మణ్యం యాదవ్, పార్వతి దంపతులు వారి కుమార్తె సుమలత కుమారుడు సతీష్ యాదవ్ కోడలు భార్గవి వ్యవహరిం చారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజ నిర్వహించి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది.



# వి ఎస్ యూలో లేటరల్ ఎంట్రీ అడ్మిషన్ల గడువు పొడగింపు



**వెంకటాచలం, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యా లయం వివిధ కోర్సులలో లేటరల్ ఎంట్రీ కోసం అడ్మిషన్ల గడువును ఈనెల 31 వరకు పొడిగించినట్టు డి ఓ ఏ డైరెక్టర్ డాక్టర్ ఎం హనుమా రెడ్డి తెలియజేశారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. డిగ్రీ నాలుగు సంవత్సరాల హానర్స్ మరియు నాలుగు సంవత్సరాల హానర్స్ విత్ రీసెర్చ్ పాసైన విద్యార్థులు పీజీ కోర్సులలో లెటర్ ఎంట్రీకి అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు (https://vsu.ac.in) లేదా విశ్వవిద్యాలయంలోని Directorate of Admissions (DOA) కార్యాలయాన్ని సంప్రదించవచ్చు అని అన్నారు.

# రూ. 12 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన డా.గొట్టిపాటి లక్ష్మీ


**దర్శి, (రాజధాని వార్తలు):** ముండ్లమూరు మండలం, ఈదర గ్రామానికి చెందిన భూమా అనూష గతంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేసుకోగా డా.గొట్టిపాటి లక్ష్మీ సహాయ సహకారంతో మంజూరు అయిన చెక్కును సోమవారం నరసరా వుపేటలో 12 లక్షల రూపాయల చెక్కుని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా భూమా అనూష భర్త భూమా రామిరెడ్డికి అందజేయడం జరిగినది.



# పోలేరమ్మకు ప్రత్యేక అభిషేకాలు

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు కోదండరాంపురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి ఈరోజు ఆషాడ మాసం చివరి మంగళవారం సందర్భంగా అమ్మ వారికి ఉదయం పసుపు కుంకుమలతో సుగంధ ద్రవ్యాలతో పంచామృతాలతో అభిషేకం నిర్వహించడం జరిగింది మహిళలు కుంకుమార్చనలు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గంధల్ల కృష్ణయ్య అన్నపూర్ణమ్మ వ్యవహరించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది.







# మాట ఇచ్చాం..నిలబెట్టుకుంటాం

## - సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శృతి రెడ్డి

**మనుబోలు, (రాజధాని వార్తలు):** ప్రతి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం సర్వేపల్లి సమగ్ర అభివృద్దే సోమిరెడ్డి లక్ష్యం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి పొదలకూరు మండలం అయ్యగారిపాళెం, నందివాయలో పర్యటించిన సోమి రెడ్డి దంపతులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసు కోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన రాజగోపాల్ రెడ్డి, శృతి ఆత్మీయ స్వాగతం పలికి సోమిరెడ్డి కుటుంబంపై అభిమానం చాటుకున్న అయ్యగారిపాళెం, నందివాయ వాసులు.

# దేశంలో వ్యవశాయ శ్రామిక శక్తి తగ్గుదల వాస్తవమేనా? : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వ్యవసాయ శ్రామిక శక్తి వాటా 1991లో 60% నుండి 2023 నాటికి కేవలం 39%కి పడిపోయిందనేది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. మంగళవారం లోక్‌సభలో ఆయన పలు అంశాలపై వివరాలు కోరారు. అమెరికా (95%), బ్రెజిల్ (75%), చైనా(60%) వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలో వ్యవసాయ యాంత్రీకరణ 45% మాత్రమే ఉండటానికి కారణాలు తెలియజేయాలన్నారు. అలాగే చిన్న, సన్నకారు రైతులకు యాంత్రీకరణను అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని వ్యవసాయ యంత్రాలు, వాటి భాగాలపై 5% లేదా 0% జీఎస్‌టీతో కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అందించేందుకు ఉపయోగపడుతుందనేది నిజమేనా అని, అయితే యాంత్రీకరణను ప్రోత్సహించడానికి, శ్రామిక శక్తిని పెంచడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశంలో వ్యవసాయ యాంత్రీకరణ ఆయా రాష్ట్రాల భౌగోళిక, సామాజిక-ఆర్థిక పరిస్థి తులు, పండించిన పంటలు, నీటిపారుదల సౌకర్యాలు వంటి వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్



(ICAR) 2020-21 అంచనాల ప్రకారం, దేశంలోని వివిధ పంటలు, వాటి వ్యవసాయ కార్యకలాపాలలో వ్యవసాయ యాంత్రీకరణ స్థాయి మారుతూ ఉంటుందని చెప్పారు. మొత్తం మీద, పంటల వారీగా సగటు యాంత్రీకరణ స్థాయిలను పరిశీలిస్తే.. విత్తన పడకల తయారీకి 70%, విత్తడం/నాటడం/మార్పిడి కోసం 40%, కలుపు తీయ డం మరియు అంతర్-సంస్కృతికి 33%, కోత మరియు నూర్పిడి కోసం 34% యాంత్రీకరణ ఉందన్నారు. ఫలితంగా మొత్తం సగటు యాంత్రీకరణ స్థాయి 45% గా ఉందని వివరించారు. ప్రపంచ దేశాల్లో శ్రామిక శక్తి అనేది ప్రాథమిక రంగం (వ్యవసాయం) నుంచి ద్వితీయ మరియు తృతీయ రంగాలకు మారడం సర్వసాధారణంగా జరిగే ప్రక్రియ అని, మన దేశానికి కూడా ఇది వర్తిస్తుందన్నారు. నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (NSO), కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (MoSPI) నిర్వహించిన పీరియాడ్రిక్ లేబర్ ఫోర్సెస్ సర్వే (PLFS) ప్రకారం, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో కార్మికుల శాతం 2020-21లో 46.5 శాతం, 2021-22లో 45.5 శాతం, 2022-23లో 45.8 శాతంగా ఉందన్నారు. చేతి పనిముట్లు, మరియు పశువుల బండ్లు, వంటివాటికి జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఉందని, అయితే నేల తయారీ మరియు పంట కోత యంత్రాలపై 12% పన్ను, వ్యవసాయ ఉత్పత్తులను శుభ్రపరచడం, మరియు క్రమబద్ధీకరించడం కోసం వినియోగించే యంత్రాలపై 18% పన్ను విధించబడుతుందని చెప్పారు. వ్యవసాయం అనేది రాష్ట్రాలకు సంబంధించిన అంశమని, కేంద్ర ప్రభుత్వం విధాన చర్యలు, బడ్జెట్ కేటాయింపులు, వివిధ పథకాలు/కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు మద్దతు ఇస్తుందని మంత్రి వివరించారు. వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ పథకాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పాదకతను పెంచడానికి, గ్రామీణ వ్యవసాయాన్ని, రైతుల జీవనోపాధిని మెరుగుపరచడానికి, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (FPOలు), ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి స్టార్టప్‌ల ఏర్పాటుకు మద్దతు ఇస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణపై ఉప-మిషన్ (SMAM) కింద చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణను పెంచడం, అధిక ధరల నుంచి రక్షణకు 'కస్టమ్ హైరింగ్ సెంటర్లు (CHCలు)' అమలు చేస్తున్నామన్నారు. SMAM కింద, వ్యవసాయ యంత్రాలను రైతులకు మరింత అందుబాటులోకి తీసుకు రావడానికి, వ్యవసాయ యంత్రాల కొనుగోలు కోసం రైతుల వర్గాన్ని బట్టి ధరలో 40-50% ఆర్థిక సహాయం అందించబడుతుం దన్నారు. రైతులకు అద్దె ప్రాతిపదికన యంత్రాలు, పరికరా లను అందుబాటులో ఉంచే ఉద్దేశ్యంతో CHCల ఏర్పాటుకు, ప్రాజెక్ట్ ఖర్చులో రూ.2.50 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు.

ప్రాజెక్ట్ ఖర్చులో 40% వ్యవసాయ యంత్ర బ్యాంకుల(FMBలు) స్థాపనలకు ఆర్థిక సహాయం అందించబ డుతుంది. ఈశాన్య రాష్ట్రాలలో FMBలను స్థాపించడానికి ఆర్థిక సహాయం ప్రాజెక్టు వ్యయంలో 95% ఉందన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ




**వింజమూరు, (రాజధాని వార్తలు):** వింజమూరునందు వి ఆర్ ఫంక్షన్ ప్లాజా నందు ఈరోజు సాయంత్రం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మండల కన్వీనర్ వైసీపీ సీనియర్ నాయకులు సహకారంతో కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉదయగిరి వైసీపీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసపూరితమైన హామీలను నమ్మి ప్రజలందరూ మోసపోయారని ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను బాబు సూరిరెడ్డి మోసం గ్యారెంటీ అనే అనేదానికి నిదర్శనంగా ఉందని అన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా తూజా తప్పకుండా నెరవేర్చి ప్రజల్లో మంచి పేరును సంపాదించారని ఆయన పణంలో ప్రతి ఒక్కరూ అన్ని వర్గాల ప్రజలు సంతో షంగా జీవనం సాగించారని కానీ అలాంటి ప్రజలు ఈ చంద్రబాబు నాయుడు మాటలు ఎలా నమ్మి మోసపోయారో అర్థం కావటం లేదని అన్నారు దాని ఫలితం ప్రజలు ఇప్పుడు పూర్తిగా అర్థమైందని ఎదవేశారు 40 సంవత్సరాల అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ప్రతిసారి ప్రజలను ఏదో ఒక మోసపూరితమైన మాటలను చెప్పి నమ్మించి అమలు చేయాలని హామీలు ఇచ్చి ప్రతిసారి గది ఎక్కుతు న్నారని అతని యొక్క నైజాన్ని ప్రజలు ఇంతవరకు కూడా అర్థం చేసుకోలేకపోవడం అది మనందరం దురదృష్టం అని అన్నారు కాబట్టి ఆయన ఇచ్చిన హామీలన్నీ కూడా పూర్తిగా నెరవే నెరవేర్చడం అలీ గాని పనిని ఎద్దవేశారు కావున ప్రజలు ఇప్పటికైనా ఆలోచించి బాబు ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేసే దానికి మీరందరూ నడుము బిగించి ముందుకు రావాలని అలా లేనట్లయితే అందరూ కళ్ళు మూసుకుని నిద్రపోవడం మంచిదని అన్నారు ఇప్పటికైనా ప్రజలందరూ నాయకులు వైసీపీ కార్యకర్తలు ఈసారి వచ్చే ఎన్నికలలో స్థానిక ఎలక్షన్ల కానీ జనరల్ ఎలక్షన్ కానీ వైసీపీ పార్టీకి అభ్యర్థికి ఓట్లు వేసి మరలా మనందరం వైసిపి పార్టీని గెలిపించి మన జగన్మోహన్ రెడ్డి అని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటిసి సభ్యుడు గణపం బాలకృష్ణ రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ రేవునూరు శ్రీనివాసరెడ్డి వైసిపి సీనియర్ నాయకులు యం విజయ కుమార్ రెడ్డి, యం ప్రసాద్ రెడ్డి, జి రమేష్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి రమేష్, పల్లాల ప్రసాద్ రెడ్డి రేవునూరు చిన్న కొండారెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వింజమూరులో సుపరిపాలన తొలి అడుగు : మండల కన్వీనర్, గూడా నర్సారెడ్డి



**వింజమూరు, (రాజధాని వార్తలు):** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలోని భాగంగా వింజమూర్ టౌన్‌లోని పోస్ట్ ఆఫీస్ వీధి పాతూరు అయ్యప్ప స్వామి టెంపుల్ వీధి ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వింజమూర్ తెలుగు దేశం పార్టీ నాయకులు వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి జిల్లా కార్యనిర్వ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు వింజమూరు మండల కో కన్వీనర్ మంచాల శ్రీనివాసులు నాయుడు వింజమూర్ టౌన్ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి వనిపెంట వెంకటసుబ్బారెడ్డి చేబ్రోలు వసంతరావు తిరుపతాచారి కరణం శ్రీనివవాసులు నాయుడు దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి కటకం ప్రసన్న చిలకపాటి వెంకటేష్ మాచర్ల శ్రీను జానాపురం కృష్ణ దామెర వెంకటేశ్వర్లు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమ-శిక్షణతో మెలగాలి

## - బాలాజీ నగర్ సీఐ సాంబశివరావు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని బాలాజీ నగర్ సీఐ సాంబశివరావు అన్నారు. గత వారం జరిగిన నారాయణ పాఠశాల క్యాబినెట్ ఎలక్షన్స్ ఫలితాలను ఆయన మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా సీఐ సాంబశివ రావు మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానాలపై అవగాహన కల్పించేందుకు క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు పొందడానికి క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు ప్రిన్సిపాల్ వందన మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు తమ పాఠశాలలో క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించి హెడ్ బాయ్ హెడ్గర్లను అలాగే క్లాస్ హెడ్లను ఎన్నుకోవడం జరిగిందన్నారు నేడు బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు




ఎన్నికల ఫలితాలు విడుదల చేసి విద్యార్థులకు పలు సూచనలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రవి వర్మ ఆర్ఐ ఆదిశేషయ్య వేణు రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం

## - నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగరంలోని స్థానిక బాలాజీ నగర్ నందు గల నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యి విద్యార్థులకు మొక్కల యొక్క విశిష్టతను తెలియ జేశారు. మానవాళి జీవనానికి మొక్కలు ఎంతో అవసరం అన్నారు. నానాటికి పెరిగిపోతున్న కాలుష్య కోరల నుండి బయటపడేందుకు మొక్కలు నాటి వాటిని పరి రక్షించాలని సూచించారు. ప్రిన్సిపాల్ వందనా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి వాటిని పరిరక్షించే బాధ్యతను చేపట్టాలని సూచించారు. మొక్కల నుండి మనుషలకు స్వచ్ఛ మైన ప్రాణ వాయువు అందుతుందని అలాంటి మొక్కలని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు




భారీ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రవి వర్మ, ఆర్ఐ ఆదిశేషయ్య, వేణు రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిరియాల కౌసల్యమ్మ వర్ధంతిలో పాల్గొన్న విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మంగళవారం నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురంలో జరిగిన మిరియాల మోహన్ రెడ్డి తల్లిగారు మిరియాల కౌసల్యమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మిరియాల కౌసల్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో విజయ డెయిరి డైరెక్టర్ బాబిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎండి కృష్ణమోహన్ రెడ్డి, విజయ డెయిరి సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయాల సేవలను సకాలంలో అందించండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల ద్వారా అందిస్తున్న పౌర సేవలను నిర్దేశించిన సమయంలోపు ప్రజలకు అందజేయాలని కమిషనర్ వై.ఓ నందన్ వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. నిర్దేశిం చిన జాబ్ చార్ట్ విధులను క్రమం తప్పకుండా పాటించాలని, విధులలో అలసత్వం ప్రదర్శించరాదని తెలియజేశారు. సచివాలయాల పరిధిలోని ప్రజలకు స్థానికంగా అందించాల్సిన మౌలిక వసతులు ఇతర అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు విధిగా బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న సమస్యలను నిర్దేశించిన గడువులోపు శాశ్వతంగా పరిష్కారం అందించి, సమస్యలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహిం చాలని కమిషనర్ సూచించారు. రేషన్ కార్డులకు సంబంధించిన ఈకేవైసీ విధానాన్ని అన్ని సచివాలయాలలో పూర్తిచేసి, తల్లికి వందనం పథకం అర్హులను గుర్తించాలని కమిషనర్ ఆదేశించారు. ఖాళీ స్థలాల పన్నులను విధించేందుకు స్థానిక రెవెన్యూ కార్యదర్శి, అడ్మిన్ కార్యదర్శితో సమన్వయం చేసుకొని పన్ను వసూలు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో అనూష, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రూరల్ తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.


# మంత్రి ఆనం ఆదేశాలతో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు

**ఏఎస్ పేట, (రాజధాని వార్తలు):** ఆత్మకూరు పట్టణ పరిధిలోని నేషనల్ హైవే ఏ.ఎస్. పేట ఆర్చి క్రాస్ రోడ్డు వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు మంత్రి ఆనం రామనారా యణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశిం చడంతో మంగళవారం ఏ.ఎస్.పేట క్రాస్ ఆర్చి వద్ద స్పీడ్ బ్రేకర్లను ఆర్ అండ్ బి అధికారులు వేయించినారు, ఆర్ అండ్ బి ఏ ఈ షేక్ అమానుల్లా, రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసమూర్తి, అటెండర్ యాసీన్ సిబ్బందితో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసినారు. ఈ



విషయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెట్రోల్ బంకులు ఆకస్మిక తనిఖీ



**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పెట్రోల్ బంక్‌లను మంగళ వారం వివిధ శాఖల అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసారు. కాలుష్యం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని బంక్ యజమా నులకు తెలియజేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా ట్యాంకుల్లో నిల్వ ఉంచిన పెట్రోల్, డీజిల్‌ని పరిశీలించడం జరి గింది. బ్యాంకుల్లో గాలి, నీరు, బాత్ రూమ్ తదితర ఏర్పాట్లును పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీల్లో ఐఓసీఎల్ సేల్స్ ఆఫీసర్ పీవీ శివకుమార్, బిపిసిల్ సేల్స్ ఆఫీసర్ అన్విత, లీగల్ మెట్రాలజీ ఏసి రంగారెడ్డి, సివిల్సిటిలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ధన్‌ఖడ్ రాజీనామా మిగిల్చిన ప్రశ్నలు

'ఆయనకు రాజ్యాంగం గురించి అద్భుతమైన పరిజ్ఞానం ఉన్నది. చట్టసభల వ్యవహారాలు ఆయనకు కొట్టిన పిండి..' ఇవి, ఉపరాష్ట్రపతిగా జగదీప్ ధన్‌ఖడ్‌ను ఎంపిక చేసుకున్నప్పుడు ఆయనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కురిపించిన ప్రశంసలు. సాగుచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నప్పుడు వారిలో అత్యధికంగా ఉన్న జాట్ రైతులను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నంలో భాగంగా ధన్‌ఖడ్‌ను ఉపరాష్ట్రపతిగా బీజేపీ ఎంపిక చేసింది. ఆయనను కిసాన్ పుత్రుడని, పరిపాలనా వ్యవహారాల్లో సమర్థుడని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా నాడు కొనియాడారు. అలాంటి ధన్‌ఖడ్ తాను ఆరోగ్యకారణాల రీత్యా రాజీనామా చేస్తున్నానంటే బీజేపీ ఎందుకు వదులుకున్నది? అసలు నిజంగా ఆరోగ్య కారణాల వల్లే ఆయన తప్పుకున్నారా? సోమవారం ప్రారంభమైన వర్షాకాల సమావేశాలు ప్రతిపక్షాలకు ఎన్నో అస్త్రాలను అందించాయి. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌లో భారతదేశం అయిదు యుద్ధ విమానాలను కోల్పోయిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వారం రోజుల క్రితం ప్రకటనలు చేయడం, రక్షణ దళాల ప్రధానాధిపతి ఈ ప్రకటనను ఖండించకపోవడం ప్రతిపక్షాలకు ఉత్సాహాన్నందించింది. ఆపరేషన్ సిందూర్‌తో పాటు బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఆత్మరక్షణలో పడేయాలని ప్రతిపక్షాలు సమాయత్తమవుతున్న నేపథ్యంలో జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా పరిస్థితిని మరింత అయోమయంగా మార్చిందనడంలో సందేహం లేదు. దేశంలో రెండవ అత్యంత ఉన్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి రాజీనామా చేయడం సహజంగానే సంచలనం సృష్టించింది. 2019లో ధన్‌ఖడ్‌ను పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా నియమించిప్పుడు ఆయన గురించి ఎవరికీ పెద్దగా తెలియదు. 1987లో రైతు నేత దేవీలాల్ ఢిల్లీలో రైతుల ధర్నా నిర్వహించినప్పుడు ధన్‌ఖడ్ తన ఝున్‌ఝున్ ప్రాంతం నుంచి దాదాపు 500 వాహనాల్లో రైతులను సమీకరించి తీసుకువచ్చి ఆయనకు సన్నిహితుడయ్యాడు. దీనితో 1989లో ఝున్‌ఝున్ నియోజకవర్గం నుంచి ధన్‌ఖడ్‌కు జనతాదళ్ తరపున ఎంపీ సీటు ఇచ్చి స్వయంగా ప్రచారం చేసి గెలిపించడమే కాక విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రభుత్వంలో సహాయమంత్రి పదవి కూడా ఇప్పించారు. దేవీలాల్‌ను వీపీ సింగ్ ఉపప్రధాని పదవి నుంచి తొలగించినప్పుడు ధన్‌ఖడ్ కూడా రాజీనామా చేసి ఆయనకు అండగా నిలిచారు. వీపీ సింగ్ తర్వాత ప్రధాని అయిన చంద్రశేఖర్ మంత్రివర్గంలో కూడా ధన్‌ఖడ్ కొనసాగారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధానమంత్రి అయినప్పుడు జనతాదళ్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతల్లో లాల్‌బహదూర్ శాస్త్రి కుమారుడు అనిల్ శాస్త్రి, ధన్‌ఖడ్ కూడా ఉన్నారు. ఎంపీగా ఓడిపోవడంతో కాంగ్రెస్ ఆయనకు 1993లో రాజస్థాన్‌లో కిషన్‌ఘర్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత ఆర్‌ఎస్‌ఎస్‌ను ధన్‌ఖడ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆర్‌ఎస్‌ఎస్ లాంటి తీవ్రవాద సంస్థకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్థానం లేదని ఆయన శాసనసభలో తీవ్రంగా విమర్శించారు. ఇదంతా గతం. 1998లో మళ్లీ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత ఆయన రాజకీయాలను వదిలి న్యాయవాద వృత్తిలో నిమగ్నమయ్యారు. దాదాపు అయిదేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉండి ఏ బీజేపీనైతే తాను తీవ్రంగా విమర్శించారో అదే పార్టీలో ఆయన చేరారు. దరిమిలా చాలా కాలం బీజేపీ లీగల్ సెల్‌లో పనిచేసిన తర్వాత ఆయనకు 2016లో ఆ సెల్ సారథ్యం లభించింది. రామజన్మభూమి కేసుల్లోనూ, ఉగ్రవాద కేసుల్లోను బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నేతలకు న్యాయ సహాయం అందించేవారు. ధన్‌ఖడ్‌పై మోదీ దృష్టి ఎలా పడిందో కాని 2019లో ఆయనను ఏకంగా పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా నియమించారు. మూడు సంవత్సరాల పాటు అనేక బిల్లులను తొక్కిపెట్టడం, తీవ్ర విమర్శలు చేయడం వంటి పనులతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ముప్పుతిప్పలు పెట్టిన తర్వాత జగదీప్ ధన్‌ఖడ్‌ను ఉపరాష్ట్రపతి వంటి కీలక పదవిలో నియమించారు. రెండు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కనుమరుగై ఉన్న జగదీప్ ధన్‌ఖడ్‌ను నరేంద్రమోదీ ఏ కారణాలరీత్యా చేరదీశారో తెలియదు. అయితే అదే వ్యక్తిని అనూహ్యంగా పదవి నుంచి తప్పించడం లేదా తప్పుకుంటే చూస్తూ ఉండడం మాత్రం ఆశ్చర్యకరం. న్యాయవ్యవహారాల్లో ధన్‌ఖడ్ పెద్దగా నిపుణుడు కాదని, ఒకటి రెండు ముఖ్యమైన కేసులు తప్ప గొప్ప కేసులు ఏవీ వాదించిన దాఖలాలు లేవని అనేకమంది న్యాయ నిపుణుల అభిప్రాయం. అలాంటి వ్యక్తిని రాజ్యాంగ వ్యవహారాల్లో గొప్ప పరిజ్ఞానం ఉన్న వ్యక్తిగా ప్రశంసిస్తూ అనుభవజ్ఞుడైన వెంకయ్య నాయుడు స్థానంలో మోదీ నియమించినప్పుడు ఆశ్చర్యపోని ఎంపీలు లేరు. ఇప్పుడు ఆయనను తొలగించడం కూడా అంతే ఆశ్చర్యం కలిగిస్తోంది. రాజకీయాల్లో ఒక వ్యక్తి ఉత్థాన పతనాలు ఎలా జరుగుతాయన్నదానికి జగదీప్ ధన్‌ఖడ్ జీవితమే నిదర్శనం. గవర్నర్ పదవిలో ఉండగా పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ బలోపేతం కావడానికి కారకుడై, బీజేపీ ఏజెంట్‌గా ముద్రపడిన ధన్‌ఖడ్ రాజ్యసభ చైర్మన్‌గా కూడా దాదాపు బీజేపీ నాయకుడుగానే వ్యవహరించారు! ప్రతిపక్ష సభ్యులను ఎంతగా కట్టడి చేయాలో అంతగా కట్టడి చేశారు. విపక్ష సభ్యులు మాట్లాడుతుంటే మాటిమాటికీ అడ్డుతగిలేవారు. పార్లమెంట్‌లో గత ఏడాది భద్రతా వైఫల్యం జరిగినప్పుడు నిరసన తెలిపిన ప్రతిపక్ష ఎంపీలను సభ నుంచి సస్పెండ్ చేశారు. ఒక దశలో ఆయనను తొలగించేందుకు ప్రతిపక్షాలు నోటీసు కూడా ఇచ్చాయి.

# కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పెల్లుబికుతున్న వ్యతిరేకత

### - ప్రశ్నిస్తే పోలీస్ కేసులు పెడుతున్నారు : కాకాణి పూజిత





**మనుబోలు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి కూటం ప్రభుత్వంపై సంవత్సర కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెల్లుబికుతుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత తీవ్రంగా విమర్శించారు. మనుబోలు స్థానిక పద్మావతి కల్యాణ మండపంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రబాబు మ్యానిపోస్టు రీ కాల్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టో తయారుచేసి ప్రతి ఇంటికి తాము అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాల పాటు ఎంత మొత్తం సంక్షేమ పథకాల కింద అందిస్తాము వివరాలను చూపుతూ ప్రతి ఇంటికి బాండ్ రూపంలో ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని ఘాటుగా విమర్శించారు. ఎన్నికల సమయంలో టిడిపి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ ప్లాప్ అయిందని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనబడుతుందని తెలిపారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపై విమర్శలు చేస్తే అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టిందని, ఆటోమేటిక్ కేసులకు తాము భయపడే ప్రసక్తి లేదని సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి వైసిపి కుటుంబానికి తాను దగ్గరుండి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కోటమ్మ ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి పాలను గుర్తు చేస్తుందని, ప్రశ్నించిన నాయకులను కార్యకర్తలను ప్రజలను అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టడం ఎంతవరకు సభ పని తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో జరుగుతున్న బానిస రాజకీయం రాబోవు 2029 ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి వైసిపి అధికారంలోకి తిరిగి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు మన్నెమాల సాయి మోహన్ రెడ్డి గడివేటి చంద్రశేఖర్ రెడ్డి ముంగర రవీందర్ రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి,భాస్కర్ గౌడ్, కసిరెడ్డి ధనుంజయ రెడ్డి ఆదినారాయణ ఎంపీటీసీ రాజేశ్వరమ్మ ఎంపీపీ గుండాల వజ్రమ్మ, గుంజి రమేష్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** బాల్యవివాహాల నిర్మూలనకు సంఘటితంగా కృషి చేయాలని, ఇది అందరి భాద్యత అని సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు పిలుపునిచ్చారు. సామర్లకోట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామస్థాయి బాలల సంక్షేమ పరిరక్షణ కమిటీ అధికారులకు మండల స్థాయిలో బాలల పరిరక్షణ బాలల చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ మరియు పెద్దాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో, ప్రాజెక్ట్ అధికారి జి ఉష అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ స్థాయి బాలల సంక్షేమ మరియు పరిరక్షణ కమిటీ (విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ) అధికారులకు బాలల చట్టాలు, హక్కులు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు మాట్లా డుతూ, "బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత. గ్రామ స్థాయి అధికారులంతా ఈ సమస్య నిర్మూలనలో క్రియాశీలంగా పాల్గొనాలన్నారు. బాల్య వివాహాల నివారణకు శక్తివంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందని ఆయన స్పష్టం చేశారు. ఎవరు బాల్య వివాహం చేస్తే వారిపై కఠిన చర్యలతోపాటు ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. జిల్లా బాలల పరి రక్షణ అధికారి సి. హెచ్.వెంకటరావు మాట్లాడుతూ, "బాల్య వివాహాల నివారణకు సమాజంలో ప్రతీ ఒక్కరి పాత్ర కీలకం. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్టు తెలిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌కి సమాచారం ఇవ్వాలి," అని సూచించారు. బాలల రక్షణ అధికారి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల బాలికలు శారీరక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే దత్తత ప్రక్రియ, ఫోస్టర్ కేర్ విధానాలపై వివరణ ఇచ్చారు. పిల్లలు లేని తల్లిదండ్రులు శిశు గృహాల ద్వారా దత్తత కోసం సంప్రదించాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ, బాలలపై జరిగే వేధింపుల విషయంలో పోక్సో చట్టాన్ని గుర్తు చేశారు. బాల్య వివాహాలు జరిపితే జైలు శిక్షతో పాటు రూ. లక్ష వరకు జరి మానా విధించే అవకాశం ఉందని, జీఓ 31 ప్రకారం మండల, గ్రామస్థాయిల్లో బాల్య వివాహ నిర్మూలన అధికారులను ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వై జర్లు ఎం. సత్యనళిని, కె.నిర్మల కుమారి, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బి లక్ష్మి, గ్రామ సర్పంచులు, ఏఎన్ఎంలు, వార్డు మహిళ సంరక్షణ కార్యద ర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామ ప్రజలకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలి

**రాపూరు, (రాజధాని వార్తలు):** కండలేరు జలాశయం నిర్మాణంలో భాగంగా ముంపునకు గురైన రేగడపల్లి గ్రామ ప్రజలకు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సోమవారం తాసిల్దార్ లక్ష్మీ నరసిం హంకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేగడపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ కండలేరు జలాశయం నిర్మాణంలో భాగంగా ముంపునకు గురైన భూములు, నివాస స్థలాలకు నష్టపరిహారం చెల్లించి 15 సంవత్సరాలు అయినా నేటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రావలసిన పునరావాస కేంద్రాన్ని నేటికి నిర్మించలేదన్నారు. గ్రామంలోని ఇల్లు శిథిలా వస్థకు చేరకోడమే కాకుండా, గ్రామానికి రాకపోకలు సాగించ డానికి రోడ్లు అధ్వానంగా మారడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మా గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ముంపు గ్రామమని



చెప్పటం జరుగుతుం దన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముంపు గ్రామమైన రేగడపల్లి గ్రామస్తులకు మండలంలోని మద్దూరు పల్లి గ్రామము వద్ద పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, ఆంజనేయులు నాయుడు, చెంచు రామయ్య, నారాయణ, రమణయ్య, గోపాల్ పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ టోర్నమెంట్ : జిల్లా కలెక్టర్



**కాకినాడ, (రాజధాని వార్తలు):** ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణకు అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ, టాయిలెట్స్, లైటింగ్, పీఏ సీస్టం, సామ్యానాలు, ట్రాన్స్పోర్ట్, భోజన, వసతి సదుపాయాలు, తాగు నీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలను రెవిన్యూ, రోడ్డు భవనాలు, ట్రాఫిక్, విద్యుత్తు, వైద్య ఆరోగ్యం, కాకినాడ నగర పలక సంస్థ, సమాచార పౌర సంబం ధాలు, పౌరసరఫరాల శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆగస్టు నెల ఒకటో తేదీ నుంచి 12 వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్, ఆగస్టు 03 నుంచి 20 వరకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ కాకినాడ క్రీడా మైదానం వేదికగా జరగనున్నాయన్నారు. ఒకే చోట రెండు ప్రధాన కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో అధికారులు బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ, టాయిలెట్స్, లైటింగ్, పీఏ సీస్టం, సామ్యానాలు, ట్రాన్స్ పోర్ట్, భోజన, వసతి సదుపాయాల ఏర్పా టులో ప్రణాళికా ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలన్నారు. హాకీ టోర్నమెంట్‌కు సంబంధించి 30 టీములకు సంబంధించి ఏయే రాష్ట్రాలకు ఏ ప్రదేశాల్లో వసతి కల్పిస్తున్నామో అక్కడ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు స్పష్టమైన అవగాహనతో పని చేయాలన్నారు. రెండు కార్యక్రమాలకు వేరు వేరుగా వైద్య బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, పారిశుధ్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావే శంలో డీఆర్వో వెంకటరావు, సీపీవో పీ త్రినాథ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి. శ్రీనివాస కుమార్, డీఎఫ్వో పీవీఎస్.రాజేష్, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, హాకీ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురప్పాడులో ఇంటింటా చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన

### - ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం : అన్నామణి





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం, పెద్దాపురప్పాడు గ్రామాన్ని మంగళవారం డి.ఎల్.పి.ఓ అన్నామణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్థులతో సమావేశమై, ఇంటి దగ్గర చెత్త సేకరణ, తడి, పొడి వ్యర్థాల వేరు వేరు నిర్వహణపై అవగాహన కల్పించారు.

ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంపై వచ్చే దుష్ప్రభావాలను వివరిస్తూ, బాధ్యతాయుతమైన జీవనశైలిని అనుసరించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. ప్రభు త్వం చేపడుతున్న ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అందుతున్న సమా చారాన్ని ప్రజలు గౌరవంగా స్వీకరించి, అనుసరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పిని శెట్టి వీరభద్రరావు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం






**కరప, (రాజధాని వార్తలు):** కేంద్ర ప్రభుత్వ ప్రజాపరంగ సంస్థ మద్రాసు ఎరువుల సంస్థ ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ సహకారంతో కరప మండలం నడకుదురు గ్రామ సచివాలయం ప్రాంగణంలో సేంద్రీయ వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. దేశమంతటా అమలులో ఉన్న "ప్రధాన మంత్రి పి.ఎం. ప్రణాం" కార్యక్రమం కింద ఈ శిక్షణా శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్ర మం ముఖ్య ఉద్దేశం భూమి పోషణ, నేల నాణ్యత మెరుగుదల, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతోపాటు భూమికి పునరుత్థానం కల్పించడం. ఈ అవకాశాన్ని వినియోగించుకుని రైతులు సేంద్రియ విధానాలవైపు దృష్టి పెట్టాలని కార్యకర్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో మద్రాసు ఎరువుల సంస్థ తయారు చేసిన "భాస్కర్" అనే సేంద్రియ ఎరువు (పి.ఆర్.ఓ.ఎం), వేప పూతల నుండి తయారైన "విజయ్ నేమ్" అనే పురుగుమందును రైతులకు ప్రదర్శించారు. రసాయన ఎరువుల స్థానంలో వీటి వినియోగం వలన నేల ఆరోగ్యం మెరుగై, పంట నాణ్యత పెరిగి మార్కెట్‌లో మంచి ధర పొందే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు.రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని స్వీకరించడం ద్వారా నేలతల్లిని పరిరక్షిస్తూ, తమ కుటుంబానికి, భవిష్యత్తు తరాలకి ఆరోగ్యవంతమైన జీవనోపాధిని అందించవచ్చుని. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సేంద్రియ వ్యవసాయ విధానాల వైపు మరలాలని నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అదనపు నిర్వహణాధికారి కిషోర్ బాబు, శాస్త్రవేత్తలు ఏ. సీతా రామశర్మ, ఇలియాజర్, కేంద్రం అధికారి మాలకొండయ్య, ప్రయోగశాల అధికారి మాధవి, మండల వ్యవసాయాధికారి ఇమ్మిడిశెట్టి సత్య, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ లాంగ్ గ్యాప్ ప్లాన్ చేస్తున్నాడా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ షూటింగ్ లు పూర్తి చేసే పనిలో బిజీ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ వారం లోనే హరిహరవీరమల్లు రిలీజ్ అవుతుంది. ఇప్పటికే ఆ సినిమా ప్రచారం పనుల్లో కూడా పాల్గొన్నారు. దీంతో ఆ సినిమాకు సంబంధించి పీకే పూర్తిగా రిలీవ్ అయినట్లే. అటు ఓజీ షూటింగ్ కూడా వేగంగా పూర్త వుతుంది. ఆ చిత్రాన్ని సెప్టెంబర్ లో రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబర్ తర్వాత ఆసినిమా నుంచి కూడా రిలీవ్ అయిటన్లే. ఇప్పటికే ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నారు. ఓవైపు పాలిటిక్స్ పనులు చూసుకుంటూనే ఉస్తాద్ సెట్స్‌కు హాజరవుతున్నారు. ఈ సినిమా షూటింగ్ వేగంగానే పూర్తి చేస్తున్నారు. రెండు నెలల్లోనూ షూటింగ్ మొత్తం పూర్తిచేసే ప్రణాళికతో హరీష్ శంకర్ ముందుకెళ్తున్నాడు. ఈసినిమా మాత్రం వచ్చే ఏడాది రిలీజ్ అవుతుంది. మరి అటుపై పవన్ కొత్త సినిమా ఏది? అవుతుందనే ఉత్కంఠ అభిమానుల్లో ఉంది. కానీ అసలు సంగతేంటి? అంటే పవన్ ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్ అనంతరం లాంగ్ గ్యాప్ తీసుకుంటారని ఆయన సన్నిహిత వర్గాల నుంచి లీకైంది. ఏకంగా మూడేళ్ల పాటు ఎలాంటి సినిమాలు చేయకూడదని భావిస్తున్నారుట. ఈ సమయాన్ని పూర్తిగా రాజకీయాలకు కేటాయించాలని ప్లాన్ చేస్తున్నారుట. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి మరో 15 ఏళ్ల పనిచేస్తానని పవన్ ప్రామిస్ చేసిన నేపథ్యంలో ఆ దిశగా ప్రజల్లోకి ఎంత బలంగా వెళ్లాలి? అన్న ఆలోచనలతోనే పవన్ ఉన్నట్లు తెలిసింది.

ఇదే నిజమైతే పవన్ సినిమాలు చేసేది మళ్లీ ఎన్నికల తర్వాతే అవుతుంది. ఈలోగా జమిలి ఎన్నికలు వచ్చినా పవన్‌కి ఎలాంటి ఇబ్బంది ఉండదు. 2029 ఎన్నికలైనా ప్రయాణం అధికార టీడీపీతోనే ఉంటుంది. కాబట్టి ఆ రకంగానూ ఎలాంటి ఇబ్బంది తలెత్తే అవకాశం లేదు. ఇవన్నీ ఆలోచించుకునే పవన్ కూడా కొత్త కథలేవి వినడం లేదుట. అలాగే నిర్మాతల దగ్గర అడ్వాన్సులు కూడా తీసుకోవడం లేదుట. ఇప్పటికే తీసుకున్న అడ్వాన్సులు కూడా తిరిగి ఇచ్చేస్తున్నారని తెలిసింది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తేలాలి.

# ఆ విషయంలో నటసింహం కూడా తగ్గేదేలే!



నటసింహ బాలకృష్ణ పాత్రల పరంగా ఎన్నో మార్పులు చూసాం. పాత్రకు తగ్గట్టు రకరకాల హావభావాలతో ప్రేక్షకుల్ని అలరించారు. కానీ అదే పాత్ర కోసం బాలయ్య శారీరకంగా తనని తాను మలుచుకున్నది మాత్రం ఇంత వరకూ ఏ సినిమాకు జరగలేదు. వెయిట్ లాస్ అవ్వడం గానీ, పెరగడం గానీ ఇలాంటి మార్పులు ఏ పాత్ర కోసం బాలయ్య ప్రత్యేకంగా సన్నధం అవ్వలేదు. బాలయ్య వాస్తవ ఆహార్యాన్నే దర్శకులంతా తెరపై ఆవిష్కరించారు. ఈ విషయంలో బాలయ్య ఇంకా ఓల్డ్ ట్రెండ్‌నే ఫాలో అవుతున్నారు. అయితే అప్ కమింగ్ ప్రాజెక్ట్ కోసం మాత్రం బాలయ్య ప్రత్యేకంగా సన్నధం అవుతున్నట్లు తెలిసింది. లుక్ పరంగా సింహం భారీ మార్పులే చేస్తోందిట. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య తదుపరి చిత్రం కన్ఫమ్ అయిన సంగతి తెలిసిందే. అఖండ 2 షూటింగ్ పూర్తికాగానే గోపీచంద్ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుంది. అయితే కొత్త సినిమా కోసం బాలయ్య లుక్ పూర్తిగా మారిపోతుందిట. సరికొత్తగా స్లిమ్ లుక్ ట్రాన్సపర్మేషన్‌లో కనిపించనున్నారుట. దీనిలో భాగంగా వెయిట్ తగ్గే పనులు మొదలు పెట్టినట్లు తెలిసింది. ఇప్పటికే వ్యాయామం, ఆహారపు అలవాట్లలో చిన్న పాటి మార్పులు చేసారుట. అలాగే హెయిర్ స్టైల్ కూడా కొత్తగా ఉండబోతుందిట. ఈ చిత్రం కోసం విదేశాల నుంచి ఓ స్పెషల్ హెయిర్ స్టైలిష్‌ని రంగంలోకి దించుతున్నారుట. మొత్తానికి సింహం కూడా ఏమాత్రం తగ్గలేదని మరోసారి ప్రూవ్ అవుతుంది. ఫిట్ నెస్ విషయంలో సీనియర్ హీరోలు నాగార్జున, వెంకటేష్ ఎప్పుడూ ఒకేలా ఉంటారు. 60 ఏళ్లు దాటినా మన్మధుల్లా హైలైట్ అవుతుంటారు. నాగార్జున స్ఫూర్తితో మెగాస్టార్ చిరంజీవి కూడా స్లిమ్ లుక్‌లోకి మారిపోయారు. విశ్వంభర చిత్రంలో చిరంజీవి స్లిమ్ లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోన్న సంగతి తెలిసిందే. 70 ఏళ్ల చిరంజీవి 40 ఏళ్ల హీరోలా కనిపిస్తున్నారు. తాజాగా బాలయ్య కూడా అదే తరహాలో లుక్‌లో భారీ మార్పులు చేస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే బాలయ్య సిసలైన బరిలోకి దిగేది మాత్రం అఖండ2 తర్వాతే ఉం టుంది. ఈసినిమాకు బాలయ్య ఇప్పటిలుక్ మాత్రమే సెట్ అవుతుంది. స్లిమ్ లుక్ అన్నది ఈ కథకు వర్కౌట్ అవ్వదు. ఈ నేపథ్యలో అఖండ చిత్రీకరణ అనంతరం బాలయ్య వర్కౌట్ వీడియోలు ఒక్కొక్కటిగా బయటకు వచ్చే అవకాశం ఉంది.

# వర్మ హార్రర్ కామెడీపై అదిరిపోయే అప్డేట్



తెలుగు సినీ ఇండస్ట్రీలో రామ్ గోపాల్ వర్మకు విలక్షణ డైరెక్టర్ అనే పేరు కూడా ఉంది. ఎప్పుడూ ఏదొక సంచలన సృష్టిస్తూ వార్తల్లో నిలిచే రామ్ గోపాల్ వర్మ తీసే ప్రతీ సినిమా సెన్సేషన్ అని చెప్పొచ్చు. ఆయన్నుంచి గత కొంతకాలంగా ఎన్నో డిజాస్టర్ సినిమాలు వచ్చినప్పటికీ ఇండియన్ సినిమాలో ఆయనకంటూ సుదీర్ఘ కెరీర్ కలిగి ఉన్నారు. ఒకప్పుడు ఆయన్ని, ఆయన సినిమాలను ఎంతగానో అభిమానించే వాళ్లు కూడా ఇప్పుడాయన్ని విమర్శిస్తున్నారు. ఆయనపై ఎన్నో ట్రోల్స్, విమర్శలు వచ్చాయి అయినప్పటికీ ఆయన సినిమాలకు దర్శకత్వం వహించడం మానలేదు. ఆయన తీసిన సినిమాలను వ్యతిరేకిస్తూ ఎన్నో నిరసనలు జరిగాయి, ఈ నేపథ్యంలోనే రామ్ గోపాల్ వర్మపై ఎన్నో కేసులు కూడా నమోదయ్యాయి. అయినప్పటికీ ఆయన సినిమాలు చేయడం మానలేదు. అయితే ఎలాగైనా కెరీర్లో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలని ఫిక్స్ అయిన రామ్ గోపాల్ వర్మ అందులో భాగంగానే ఓ హార్రర్ కామెడీ సినిమాను లైన్‌లో పెట్టినట్టు వెల్లడించిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్ మే భూత్ అనే టైటిల్‌తో తెరకెక్కిన ఈ సినిమాను ఆర్జీవీ పాన్ ఇండియా స్థాయిలో రూపొందించనున్నారు. సత్య, కౌన్, షూల్ లాంటి మైల్ స్టోన్ సినిమాల కోసం గతంలో వర్క్ చేసిన బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పాయ్ ఈ సినిమాలో ప్రధాన పాత్రలో నటించనుండగా జెనీలియా, రాజ్ పాల్ యాదవ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కాగా ఈ సినిమా షూటింగ్ జులై 26న మొదలు పెట్టి, ఈ ఏడాది ఆఖరికి షూటింగ్‌ను పూర్తి చేయనుండగా, వచ్చే ఏడాది ఈ సినిమా రిలీజ్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటివరకు ఎన్నో జానర్లలో సినిమాలు చేసిన ఆర్జీవీ మొదటిసారి హార్రర్ కామెడీ జానర్ లో సినిమా చేస్తుండగా ఈ సినిమాలో అదిరిపోయే విజువల్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయని సినిమా అనౌన్స్‌మెంట్ టైమ్ లోనే ఆర్జీవీ తెలిపారు. ప్రజలకు భయమేస్తే పోలీస్ స్టేషన్ కు వెళ్తారు, కానీ అదే పోలీసులకు దెయ్యం కారణంగా భయమేస్తే ఎక్కడికెళ్తారనే నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కనున్నట్టు కూడా ఆర్జీవీ వెల్లడించారు. ఆర్జీవీ నుంచి మొదటిసారి ఈ జానర్‌లో సినిమా వస్తుండటంతో ఆయన ఫ్యాన్స్‌లో ఈ సినిమాపై ఆసక్తి పెరిగింది.

# దీపిక రుచిని ప్రభాస్ వదల్లేకపోతున్నాడా!



డార్లింగ్ ప్రభాస్ నాన్ వెజ్ ప్రియుడు. ముక్క లేనిదే ముద్ద దిగదు. తన చుట్టూ ఉండే వాళ్లు కూడా అదే తరహా రుచులని ఆస్వాదించాలనుకుంటాడు. అందుకే తన ఇంటి నుంచి ప్రత్యేకంగా వండించి మరీ సహ నటులకు, హీరోయిన్లకు పంపిస్తుంటాడు. ఈ విషయంలో హీరోయిన్లకు ప్రభాస్ ఎంతో ప్రత్యేకం. ప్రభాస్ ఇంట రుచులన్నింటిని దీపికా పదుకొణే కూడా కల్కి షూటింగ్ సమయంలో ఆస్వాదించింది. ప్రభాస్ పంపించిన స్పెషల్ వంటకాల గురించి చెప్పి ఎంతో మురిసిపోయింది. మరి ప్రభాస్‌కి దీపికా ఇష్ట వంటకాన్ని రుచి చూపించిందా? అంటే అవుననే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీపికా పదుకొణే ఇష్టంగా తినే ఆహారం ఒకటుంది. అదే క్వినోవా. ఇది పూర్తిగా శాఖాహారం. కూరగాయలు..రకరకాల పప్పులు...మసాలా దినుసులతో ఈ ఐటమ్ తయారు చేస్తారు. రిచ్ కిడ్స్ ఎక్కువగా రిచ్ రెస్టారెంట్‌లో ప్రిపర్ చేసే ఐటమ్ ఇది. ఈక్వినోవా దీపిక ఎంతో ఇష్టంగా తింటుందిట. స్వయంగా తాను కూడా చేయడం నేర్చుకుందిట. దీపికకు బాగా తెలిసిన వంటకం కూడా ఇదేనట. భర్త రణవీర్ సింగ్ కూడా స్వయంగా వండి ఎంతో ప్రేమతో వడ్డిస్తుందిట. ఇదే ఐటమ్‌ను ప్రభాస్ కోసం దీపిక స్పెషల్ వంటకంగా చేసి తినిపించిందిట. అప్పటి వరకూ ఈ ఐటమ్ గురించి ప్రభాస్‌కి కూడా తెలియదట. దీపిక రుచి చూపించడంతో అప్పటి నుంచి రెస్టారెంట్‌కి వెళ్లిన ప్రతీసారి తన ఆహారంలో క్వినోవా కూడా ఉండేలా చూసుకుంటున్నాడుట. డార్లింగ్ దీపికను అడిగి రెసిపీ గురించి కూడా అడిగి తెలుసుకున్నాడుట. మొత్తానికి ప్రభాస్ మెచ్చిన వెజ్ వంటకం లిస్ట్‌లో కొత్తగా ఇది కూడా యాడ్ అయిందన్న మాట. రాబోయే రోజుల్లో వీరిద్దరి కాంబినేషన్‌లో ఇంకెన్ని రుచులు తెరపైకి వస్తాయో చూడాలో. ప్రభాస్ –దీపిక పదుకొణే కల్కి 2 షూటింగ్ కూడా పూర్తి చేయాలి. ఇద్దరి మధ్య అసలైన కాంబినేషన్ సన్నివేశాలు రెండవ భాగంలోనే ఉంటాయి. ఈ భాగానికి సంబంధించి షూటింగ్ డేస్ కూడా ఎక్కువగానే ఉన్నాయి. వచ్చే ఏడాది కల్కి 2 మొదలవుతుంది.

# సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం పదిలం

## - రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం పదిలంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏడాది కాలంలో చేసిన మంచిని వివరించేందుకు ప్రజల మధ్యకు వచ్చినట్లు ఆయన వివరించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు కోవూరు మండలం పోతిరెడ్డి పాలెంకు వచ్చిన రాష్ట్ర మంత్రి టిజి భరత్ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా పోతిరెడ్డిపాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం.. రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన పోతిరెడ్డిపాలెం బ్రాంచ్ రోడ్డు, పోతిరెడ్డిపాలెం నుంచి గిరిజన తిప్ప వెళ్లే రోడ్లను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో కలిసి మంత్రి భరత్ ప్రారంభించారు. అనంతరం పోతిరెడ్డి పాలెం గ్రామంలో 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రోడ్లకు ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు. పోతిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీవాణి కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, మంత్రి భరత్‌లకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ.. ఆప్యాయంగా పలకరించారు. సుపరి పాలన కరపత్రాలు అందించి ఏడాదికాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న వారి కళ్లలో సంతోషం చూశారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో సంతోషంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు.





ఈ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని నేతలు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ...కోవూరు నియోజకవర్గ సమస్యలే పరిష్కారంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పనిచేస్తున్నారని, ఆ విషయాన్ని తాము ప్రత్యక్ష్యంగా చూస్తున్నామన్నారు. ఎప్పుడు ఎక్కడ పలకరించినా.. ప్రజా సమస్యలనే ప్రస్తావిస్తుంటారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పనితీరును ఆయన కొనియాడారు. గత పాలనలో అధ్వానంగా మారిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారన్నారు. ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని, ఇటీవల ప్రశాంతమ్మను అసభ్య పదజాలంలో మాట్లాడిన తీరును ఆయన తప్పుబట్టారు. సీఎం చంద్రబాబు ఒక విజన్‌తో పాలన సాగిస్తున్నారని, ఆయన విజన్‌కు నేటి హైదరాబాద్ నిదర్శనమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సుస్థిర ప్రభుత్వాలు అత్యవసరమని ఆయన వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వమే రావాలన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాదిలో 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఇది చంద్రబాబు నాయుడు బ్రాండ్ అని చెప్పారు. ఇది పనిచేసే ప్రభుత్వమని, ఎంజాయ్ చేసే ప్రభుత్వం కాదన్నారు. ఈ రాష్ట్రానికి ఉన్న సీఎం మరే రాష్ట్రానికి లేరని, అందుకే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయనే మన సీఎం అన్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇఫ్కో కిసాన్ సెజ్ వివరాలపై ఆరా తీస్తామని అన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని మొదలు పెట్టిన 20 రోజుల్లోనే లక్ష ఇళ్లను పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో తమను భారీ మెజారిటీలతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో ఇవ్వగలిగిన ఒక గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే ప్రజల్లోకి వెళ్లాలని ముఖ్యమంత్రి మీ వద్దకు పంపించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి నేడు ప్రజాక్షేత్రంలో ధైర్యంగా తిరుగుతున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80% వరకు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.

గత ప్రభుత్వ విధానాలతో అస్తవ్యస్థం అయిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు తన పాలనానుభవంతో గాడిన పెడుతున్నారన్నారు. 1వ తేదీనే పింఛను, దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, వేట నిషేధ సమయంలో మత్స్య కార సేవ కింద 20 వేల ఆర్థిక సహాయం వంటి అన్ని పథకాలు అమలు చేశారన్నారు. ఈ సందర్భంగా కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు, ఇఫ్కో కిసాన్ సెజ్, మిథాని పరిశ్రమల స్థాపన విషయాన్ని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు. కోవూరు నియోజకవర్గంలో నైపుణ్యమున్న యువతకు కొదవ లేదని, వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కిసాన్ సెజ్, మిథాని పరిశ్రమలు స్థాపిస్తే వేలాదిమందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా కోవూరు నాయకులు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, జొన్నవాడ ఆలయ సేవా కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, పోతిరెడ్డి పాలెం ఎంపీటీసీ నాగరాజు, కోవూరు ఎంపీపీ తుమ్మల పార్వతి, టిడిపి కోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, బుచ్చి అర్బన్ రూరల్ టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్ టిడిపి నాయకులు ఇంత మల్లారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి తదితరులు పాల్గొన్నారు.

# అరాచకపాలన స్థానంలో ప్రజా పరిపాలన : రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కోవూరు, (రాజధాని వార్తలు):** గత ప్రభుత్వం అరాచకపాలన స్థానంలో ప్రజా పరిపాలన సాగుతోందని రాష్ట్ర భారీ పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కోవూరు మండలంలోని మంగళవారం పోతిరెడ్డిపాలెం గ్రామంలో కోటి 50 లక్షలు రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు ఆయనకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఘన స్వాగతం పలికారు. స్థానిక చక్కెర కర్మాగార కార్మికులకు, పాత బకాయిలను, అదేవిదంగా రైతులకు రావలసిన బకాయిలను ప్రభుత్వంతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని ఉద్ఘాటించారు. ప్రజలకు సేవ చెయ్యాలనే లక్ష్యంతోనే రాజకీయంలో వచ్చామని అన్నారు. అదేవిదంగా చక్కెర కార్మికులు కర్మాగారం పునరుద్దరణకు కృషి చేస్తామని చెప్పారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం ప్రజలు అభివృద్ధి, సంక్షేమము కొరకు, అసెంబ్లీలో ప్రతి సారి ప్రశ్నలు వేయడం జరుగుతుంది అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేను కోవూరు ప్రజలకు ఉండడం గర్వించదగ్గ విషయమని మంత్రి ప్రశాంతి రెడ్డిని కొనియాడారు. ఏపీ సీఎం చంద్రబాబు





కేవలం ప్రజల కొరకే విజన్‌తో పని చేస్తున్న మహానేత అని అన్నారు. నిరంతరం రాష్ట్ర ముబాగోగులు గురించి ద్రుష్టి పెట్టె సీఎంగా పేరు ఉన్న నేత అని అన్నారు. గత ప్రభుత్వం పాలనలో రాష్ట్రం గాడి తప్పిందని అన్నారు. ఏడాది పాలనలోనే 9లక్షలు కోట్లు పైగా రాష్ట్ర ము అభివృద్ధికి ఖర్చు పెట్టిన సీఎం చంద్రబాబుకే ఘనత దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న మేలు ఇంత వరకు ఏ ప్రభుత్వంలో జరగలేదని అన్నారు. గత పాలనలో ప్రజలు విసిగిపోయి 11 సీట్లకే పరిమితం చేసిందని అన్నారు. కోవూరు మాజీ ఎమ్మెల్యే ఒక మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. దేశములో కల్లా గొప్ప ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకొన్న చంద్ర బాబుకు ప్రజలు పట్టం కట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి వివిధ శాఖ అధికారులు, టీడీపీ మండలం అధ్యక్షులు కొల్లా సుధాకర్ రెడ్డి, మాజీ టీడీపీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, టీడీపీ సీనియర్ నేత తిరుమూరు అశోక్ రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, పట్టణ అధ్యక్షులు నాటకరాణి వెంకట్, బీజేపీ నేతలు ఇండ్ల రాఘవేంద్ర, జిల్లా బీజేపీ అధ్యక్షులు వంశీ ధర్, జనసేన నేత చప్పిడి శ్రీనివాస్‌లు, స్థానిక టీడీపీ నేతలు మాజీ ఎంపీ, వెంకట రమణమమ్మ, కమలా కర్ రెడ్డి, కరేటి శ్రీనివాసులు, పెంచలయ్య, జెట్టి మదన్ గోపిరెడ్డి, ఏటూరు హరిరెడ్డి,, విన్నకోట రాఖీ స్థానిక టీడీపీ నాయకులు, తదితరులు మహిళా ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఏడాది సుపరి పాలన సందర్భంగా కోవూరు నియోజకవర్గం ఒక లక్ష ఇల్లుకు పైగా తిరిగి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రజాపాలనను వివరించడం జరిగింది అన్నారు. 13 మాసాలకే 80 శాతం అభివృద్ధి సంక్షేమములు కూటమి ప్రభుత్వంలో సపలీకృతం అయిందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.

అనేక పథకాలు ఇచ్చామని, సూపర్ సిక్స్ పథకాలు అమలు అయిందని అన్నారు. త్వరలో మహిళలకు ఉచితంగా బస్ ప్రయాణం సీఎం ఏర్పాటు చేస్తారని అన్నారు. మంత్రి కోవూరుకు రావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు : తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, (రాజధాని వార్తలు):** మండల పరిధిలోని కొడవలూరు తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజలకు రావలసిన ప్రభుత్వ సరుకులను సకాలంలో సక్రమంగా అందించాలని, వృద్ధులకు, వికలాంగులకు ప్రతినెల 1వ తారీకు కంటే నాలుగు రోజులు ముందు వారి గృహానికే వెళ్లి రేషన్ అందించాలని, ఈ క్రమంలో ఏ రేషన్ డీలర్ కూడా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, వృద్ధులకు, వికలాంగులకు సకాలంలో సరుకులు వారి గృహానికి చేరటం లేదని నా దృష్టికి వచ్చింది అని ఇటువంటి ప్రక్రియ కొనసాగితే కఠిన చర్యలు తీసుకోబడతాయని స్ఫూర్తి రెడ్డి రేషన్ డీలర్లకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని రేషన్ డీలర్లు, కూటమి ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు

**రాపూరు, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్ల వడ్ల. వెంకటరమణారెడ్డి, బత్తిన. శ్రీహరి రెడ్డి తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కురుగొండ్ల. రామకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం రాపూరు మేజర్ పంచాయితీ పరిధిలోని రామిరెడ్డి పల్లి గ్రామంలో టిడిపి నాయకులు వెంకటరమణారెడ్డి, శ్రీహరి రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్



పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అని ఇంటింటికి వెళ్లి తెలుసుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం సువరపాలనపై ప్రజలు ఆనందం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్ల. వెంకటేశ్వర్లు, పల్లమాల. మల్లేశ్వర్, మహేష్, ముని రాజా, సురేష్, రామయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అగ్రనేత అచ్యుతానందన్‌కి ఘన నివాళి



**మైలవరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ సిపిఐ(ఎం) నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ (102) సోమవారం మధ్యాహ్నం కన్నుమూశారు. మైలవరం సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఉదయం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పీవీ ఆంజనేయులు కోర్టు పాల్గొని మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల జీవించే వారిలో అరుదుగా ఈయన ఒకరు , గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో తిరువనంతపురం లోని ఎస్.యు.టి ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ సోమవారం మరణించినట్లు వైద్యులు తెలిపారు. వి.ఎస్.అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా, మూడుసార్లు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2006-11 మధ్యకాలంలో ఆయన కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారు. సిపిఎం వ్యవస్థాపకుల్లో ఒకరు, అనేక సంఘాలు నిర్మించారు. అనేక పోరాటాలు చేశారు. పేద కుటుంబంలో జన్మించి పోరాటయోదుడుగా మరణించాడు. అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న, శ్రమ జీవుల హక్కుల కోసం పోరాడిన, యోధుడు. కుల వివక్షత అంటరానితనంకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి, పెత్తందారులు భూస్వాములకు వ్యతిరేకంగా, వ్యవసాయ కూలి మహిళ, ఐక్యం చేసి జాకెట్ హక్కు కోసం పోరాడే సాధించినవారు. పదవులు కాదు, ప్రజలు శ్రమజీవుల ముఖ్యమని, భావించిన నాయకుడు. నీతి, నిజాయితీగా సోషలిస్టు లక్ష్యం కోసం పని చేశారు. నేటి తరానికి ఆదర్శనీయులు. 1980 నుండి 1991 వరకు సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీకి రెగ్యులర్ ఆహ్వానితులుగా ఉన్నారు. ఈయన లేని లోటు, కార్మిక కర్షక కష్టజీవులుకు తీరని లోటు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మైలవరం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి రావుల సుబ్బారావు, కోటా సురేష్, ప్రసాద్, శ్రీనివాసరావు ముఠా, కార్మికులు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లు మూవీ విడుదల సందర్భంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన బొబ్బేపల్లి సురేష్ నాయుడు



**మనుబోలు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం లోని ముత్తుకూరు మండలం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు స్వామివారికి వస్త్రాలను సమర్పించి పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా కూటమిలో ఆయనకు ఇచ్చిన పదవికి దేశంలోనే రెండో స్థానం సాధించిన వ్యక్తిగా ఈ ఏడాది కాలంలో మొట్టమొదట విడుదలవుతున్న హరిహర వీరమల్లు బ్లాక్బస్టర్ మూవీ ఈనెల 24 విడుదలవుతుంది అందుకు సంబంధించి ఈ సినిమా భారత దేశంలోనే ఒక చరిత్ర సృష్టించే ఒక సందేశాత్మకమైన చిత్రంగా. సినిమా విడుదల సందర్భంగా ఈరోజు ముందస్తుగానే ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండాలని సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు స్వామివారికి వస్త్రాలను వస్త్రాలను బహూకరించి మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గోత్ర నామాలతో విజయోత్సవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు పవన్ కళ్యాణ్ కటౌట్‌కి కొబ్బరినీళ్ళతో అభిషేకం పాలతో అభిషేకం నీటితో అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, పినిశెట్టి మల్లికార్జున్, సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, అక్బర్, గండు ఆనంద్, శరత్, మస్తాన్, సుమన్, చిన్న, ఏలికం గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

# "శౌర్య" కార్యక్రమంతో సైబరు, రహదారి, మహిళల భద్రతపై అవగాహన

## - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం పట్టణం ముడిదాం గ్రామం వద్ద గల 'ఇన్సిపైరో' స్కూలులో విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 'శౌర్య' పేరుతో సైబరు, రహదారి, మహిళల భద్రత, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపట్ల అవగాహన కార్యక్రమంను జూలై 22న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ యువత చిన్న వయస్సులోనే మాదక ద్రవ్యాలకు అలవాటుపడి, జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఎవరైనా ఒకసారి డ్రగ్స్ తీసుకోవడానికి అలవాటు పడితే వారికి తెలయకుండానే, త్వరితగతినే వాటికి బానిసలుగా మారే ప్రమా దముందన్నారు. కావున, విద్యార్థులు మత్తు కలిగించే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు, యువత చెడు మార్గాల్లో నడుస్తున్నారని గుర్తించి, వారిని సన్మార్గంలో నడిపిం చేందుకు 'సంకల్పం' కార్యక్రమంతో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా, గంజాయి అక్రమ రవాణను నియంత్రించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, పెద్ద ఎత్తున గంజాయిని సీజ్ చేయడంతోపాటు, అందుకు కారకులైన నిందితులను అరెస్టు చేసామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువత డ్రగ్స్‌ను కొనుగోలు చేసేందుకు అవసరమైన డబ్బులు లేక, దొంగతనాలకు పాల్పడుతూ, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. సైబరు నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు సరైన అవగాహన లేకపోవడం వలన సోషల్ మీడియాలో ప్రచారమయ్యే విషయాలు నిజమని భావించి, డబ్బులను పోగొట్టుకున్నారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు చేసే కాల్స్‌కు స్పందించవద్దని, వారు పంపే లింకులపై క్లిక్ చేయ వద్దని, ఇతరులతో ఒటిపి నంబర్లను షేర్ చెయ్యవద్దన్నారు. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టు పేరుతో నేరగాళ్ళు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. మీ పేరుతో కొరియర్ వచ్చిందని, ఆ ప్యాకెట్‌లో నిషేధిత డ్రగ్స్ దొరికాయని, విచారణకు హాజరు కావాలని, డిజిటల్ అరెస్టు చేసామని బెదిరింపులకు పాల్పడుతూ, డబ్బులను దోచుకుంటున్నారన్నారు. రహదారి భద్రత పట్ల కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనరు డ్రైవింగుకు పాల్పడవద్దని, లైసెన్సు లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. చాలామంది యువత రహదారి ప్రమాదాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కావున, వాహనాలను నడిపేటప్పుడు నాణ్యత కలిగిన హెల్మెట్స్‌ను ధరించాలని, రహదారి భద్రత నియమాలు పాటించాలన్నారు. మహిళల భద్రతకు పోలీసుశాఖ చాలా చర్యలు చేపడుతుందని, ఇందుకుగాను ప్రత్యేకంగా శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ మొబైల్స్ తప్పనిసరిగా శక్తి యాప్ను డౌన్లోడు చేసు కోవాలన్నారు.

ఎవరికైనా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడినపుడు మొబైల్ ఫోనులోని శక్తి యాప్ ఎస్.ఓ.ఎస్. బటన్ క్లిక్ చేస్తే, దగ్గరలో ఉన్న పోలీసు సిబ్బంది క్షణాల్లో మీ వద్దకు చేరుకొని రక్షణ కల్పిస్తారని తెలిపారు. చాలామంది విద్యార్థులు 18సం.లు నిండకుండానే లైంగిక నేరాల్లో చిక్కుకోవడం వలన వారిపై పోక్సో కేసులు నమోదవుతున్నాయన్నారు. ఈ కేసుల్లో నిందితులుగా అరెస్టు అయితే విద్యార్థి జీవితం నాశనం కావడంతోపాటు, 10సం.లు వరకు జైలుశిక్ష లేదా జీవిత ఖైదు విధించబడుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అనంతరం, రోటరీ క్లబ్ ప్రత్యేకంగా రూపొందించిన శౌర్య వాల్ పోస్టరును జిల్లా ఎస్పీ ఆవిష్కరించి, రాష్ట్ర వ్యాప్తంగా శౌర్య కార్యక్రమాన్ని అన్ని కళాశాలలు, పాఠశాలల్లో నిర్వహించాలని రోటరీ క్లబ్ సంకల్పించినందుకు గాను రోటరీ క్లబ్ సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఛైర్మన్ డా.ఎం.వెంకటేశ్వర రావు, ఇన్సిపైరో స్కూలు డైరెక్టరు రవి కే.మండ, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, ఇన్సిపైరో, పోలీసు స్కూలు, ఆర్కే జూనియర్ కాలేజ్ మరియు కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కూల్ డ్రాప్ ఔట్లు లేని జిల్లాగా మార్చాలి

## - ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎక్కువ సమయం గడపాలి - విద్యా ప్రమాణాలు పెరగాలి : జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారికి ప్రభుత్వం అనేక వసతులను కల్పిస్తుందని, పుస్తకాలు, యూనిఫారంలు, బూట్లు తదితర అవసరాలన్నిటిని కల్పిస్తు, తల్లికి వందనం కూడా ప్రభుత్వం అందిస్తోందని , అయినప్పటికీ పిల్లలు బడి మానివేయడం అనేది ఆందోళన కలిగిస్తున్న అంశమని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. టీచర్, స్టూడెంట్ అటెండేన్స్ శత శాతం ఉండాలని తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మండల విద్యా శాఖాధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 9 వేల మంది డ్రాప్ ఔట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, ఒక్క 10వ తరగతిలోనే 850 మంది ఉన్నారని, బడి మాని వేసిన ప్రతి విద్యార్థి ఇంటికి హెడ్ మాస్టర్ వెళ్లి మాట్లాడాలని, విద్యార్థి పరిస్థితిని తెలుసుకొని బడిలో చేర్పించాలని తెలిపారు. విద్యార్థి దశలో 10వ తరగతి అత్యంత ముఖ్యమని, 10లో ఫెయిల్ అయిన విద్యార్థి భవిష్యత్తు గందరగోళంగా ఉంటుందని ఆ పరిస్థితి రానీయకుండా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుడు విద్యార్థులతో వీలున్నంత ఎక్కువ సమయం గడపాలని, అప్పుడే విద్యార్థి మానసిక పరిస్థితి తెలుస్తుందని, వారికీ ఆత్మ స్థైర్యం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమర్థత గల ఉపాధ్యాయులు ఉంటారని, అయితే వీరు విద్యార్థులపై ఎక్కువ దృష్టి పెట్టాలని, వారికీ సన్నిహితంగా ఉండాలని అప్పుడే వారిలోని లోపాలను తెలుసుకోగలుగుతారని అన్నారు. ఈ ఏడాది 10 ఫలితాలు మెరుగ్గా ఉండాలని, ప్రభుత్వం ఎప్పుడూ లేని విధంగా చదువుపై ఎక్కువ దృష్టి పెట్టి, ఎక్కువుగా ఖర్చు చేస్తోందని దాని ఫలితం కనపడాలని తెలిపారు. ప్రాంతీయ సంయుక్త సంచాలకులు భాస్కరరావు మాట్లాడుతూ పిల్లలు ఆటలాడుకున్నపుడు, అన్నం తిన్నప్పుడు కూడా ఉపాధ్యాయుడు దగ్గరగా ఉండాలని, అప్పుడే విద్యార్థికి నమ్మకం కలుగుతుందని అన్నారు. వారం రోజుల పాటు ఒక విద్యార్థి బడికి రాలేదంటే ఎందుకు రాలేదని వారి తల్లిదండ్రులను అడగాలని అన్నారు. తరగతిలో వెనకబడి ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అయితే వారు వెనకబడి ఉన్నారనే సంగతి తరగతిలో చెప్పకూడదని అన్నారు. వారిపై అరవడం, కేకలు వేయడం చేయరాదని, ప్రేమతో దగ్గరకు తీసుకొని చదువు చెప్పాలని అన్నారు. సబ్జెక్టు టీచర్స్ సెలవులో ఉన్నపుడు వెంటనే డి.ఈ.ఓకు తెలియజేయాలని డి.ఈ.ఓ ప్రత్యామ్నాయం చూడాలని తెలిపారు. ప్రధానంగా తరగతిలో విద్యార్థుల నోట్స్ దిద్దాలని, గుడ్, బాడ్, ఎక్సలెంట్ వంటి రిమార్కులు రాయాలని అప్పుడే వారి చేతిరాత మెరుగుపడుతుందని అన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి మాణిక్యం నాయుడు మాట్లాడుతూ జిల్లాలో జిల్లా కలెక్టర్ సహకారంతో బదిలీలను పారదర్శకంగా చేయగలిగామని, అలాగే మెగా పేరెంట్ టీచర్స్ మీట్‌లు జయప్రదంగా నిర్వహించుకున్నామని తెలిపారు. షైనింగ్ స్టార్స్ పేరుతో ప్రోత్సాహకాలను అందజేయడం , పాఠశాలల రీ స్ట్రక్చర్, బుక్స్, కిట్స్ సరఫరా, ఎన్రోల్మెంట్ పెరగడం వంటి కార్యక్రమాల్లో విజయవంతం అయ్యయమని, అలాగే ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఉచితంగా కేటాయించడంలో సహకరించినందుకు జిల్లా విద్యా శాఖ తరపున ధనవాదాలను తెలిపారు.

ఈ సందర్భంగా 10 ఫలితాల్లో శత శాతం సాధించిన రెసిడేన్షియల్ పాఠశాలలు, జిల్లా పరిషత్, కేజీబీవీ 25 పాఠశాలల హెడ్ మాస్టర్లకు, ప్రిన్సిపాల్స్‌కు సన్మానించారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష పి.ఓ డా.రామారావు, డిప్యూటీ డీ.ఈ.ఓలు, కెజిబివి, మోడల్ స్కూల్స్, హెచ్.ఎం.లు, ప్రిన్సిపాల్స్, ఎం.ఈ.ఓ లు, డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, పరీక్షల కో ఆర్డినేటర్ సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

# తంగుడబిల్లి హౌసింగ్ కాలనీలో మౌలిక సౌకర్యాలు : భీమిలి ఎమ్మెల్యే గంటా





**ఆనందపురం, (రాజధాని వార్తలు):** మండలంలోని తంగుడుబిల్లిలో 690 ఎకరాల్లో నిర్మిస్తున్న మెగా హౌసింగ్ ప్రాజెక్టులో యుద్ధ ప్రాతి పదికన అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ప్రతిపాదిత 16,996 ఇళ్లలో ప్రస్తుతం 2,036 ఇళ్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. తంగుడుబిల్లిలో హౌసింగ్‌ను మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీ లించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కీలకమైన అన్ని వ్యవస్థల మాదిరిగా హౌసింగ్‌ను కూడా జగన్మోహన్ రెడ్డి సర్వ నాశనం చేశారని విమర్శించారు. పేదలకు గూడు కల్పించాలన్న లక్ష్యం కంటే ల్యాండ్ పూలింగ్ పేరుతో వైసీపీ నాయకులకు దోచిపెట్టడం కోసమే పాలసీ విధానాన్ని రూపొందించారని దుయ్య బట్టారు. ఒక మున్సిపాలిటీ సరిపడా ప్రజలు నివాసం ఉండాల్సిన తంగుడబిల్లి హౌసింగ్ టౌన్ షిప్‌లో మౌలిక సౌకర్యాల అంశాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతంలో అర్హులున్నప్పటికీ 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న విశాఖపట్నం నగరంలో నివాసముంటున్న వారికే ఇళ్లు కేటాయించడం విచిత్రంగా ఉందన్నారు. హౌసింగ్ పై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. టిడ్కో ఇళ్ల కోసం బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న లబ్ధిదారులు వాయిదాలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉదాత్తాశయంతో నిర్మించిన టిడ్కో ఇళ్ల లక్ష్యానికి వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు.

**లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే**

లబ్ధిదారుల జాబితా నుంచి ఎంపిక చేసిన ముగ్గురితో ఎమ్మెల్యే గంటా ఫోన్‌లో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణ నాణ్యత.. మౌలిక సదుపాయాలు కల్పిస్తే నివాసముంటారా.. నిర్మాణ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా.. వంటి వివరాలను కనుక్కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్‌తో మాట్లాడారు. వి.ఎం.ఆర్.డి.ఎ., జీవీఎంసీ, ఈపీడీసీఎల్ తదితర విభాగాల సమన్వయంతో యుద్ధప్రాతిపదికన హౌసింగ్ కాలనీలో కరెంట్.. రోడ్లు.. డ్రెయిన్లు.. మంచినీరు వంటి అత్యవసర సదుపాయాలు కల్పించాలని కోరారు.

**కాంట్రాక్టర్ తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం**

మెగా హౌసింగ్ కాలనీ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ వ్యవహార శైలిపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న సమయంలో కనీస బాధ్యత లేకుండా గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ నాణ్యతపై పలువురు ఫిర్యాదు చేశారన్నారు. పనుల విషయంలో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సత్తిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూరిబాబు, ఎమ్మార్వో ఎస్.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యక్రమాలపై ఇంటింటి ప్రచారం**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముచ్చర్ల గ్రామ పంచాయతీ తంగుడుబిల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు.. చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గండ్రెడ్డి స్వామినాయుడు, ఎర్ర రాజు, మల్లికార్జునరావు, శ్రీకాంత్ రాజు, ఎస్.శివ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ అచ్చితానందన్ సంతాప సభ





**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ అచ్చితానందన్‌కు చిట్టివలస సిఐటియు ఆఫీసు వద్ద జోన్ కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ కేరళలో ఆరేళ్ల పాటు ముఖ్యమంత్రిగా మూడుసార్లు ప్రతిపక్ష నాయకులుగా ఏడు సార్లు ఎమ్మెల్యేగా పొలిటి బ్యూరో సభ్యులుగా నిరంతరం కార్మికులు కర్షకులు రైతులు ముఖ్యంగా ప్రజాకర్షణ నాయకులుగా కేరళలో ఎంతో ఖ్యాతి గడించారని మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ కేరళలో విస్తరిం చడంలో కీలక పాత్ర వహించారని ప్రజా పోరాటాలు ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ సభ్యులు ఎస్ అప్పలనాయుడు పల్లా పెంటరాజు పల్లా రమణ నమ్మి నాయుడు ఎల్లాజీ చిరంజీవి తదితర ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# కార్యకర్తను పరామర్శించిన కురిచేడు మండల వైసీపీ నాయకులు



**దర్శి, (రాజధాని వార్తలు):** కురిచేడు మండలం పడమర వీరాయి పాలెం సర్పంచ్ బొరిగొర్ల శివలక్ష్మీ తండ్రి వైసీపీ నాయకులు బొరిగొర్ల చిన్న గోవిందు ఇటీవల అనారోగ్యంతో బాధపడుచు ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా విషయం తెలుసుకొని ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు దర్శి యంఎల్ఏ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆదేశం మేరకు కురిచేడు మండల జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, యంపిటీసి తాళ్ళూరి ఆంజనేయులు,వైసీపీ మండల ఉపాధ్యక్షులు ఊట్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు సారెడ్డి నాగిరెడ్డి,అంకె గోపాలకృష్ణ, సెక్రటరీ మువ్వా శ్రీనివాస్,రైతు విభాగం అధ్యక్షులు ముసికర యోగి రెడ్డి,కల్చరల్ వింగ్ అధ్యక్షులు పోకూరి సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు ఊట్ల పోలయ్య,సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్ కుమార్, నాయకులు పాతకోట వెంకట రెడ్డి, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, టౌన్ పార్టీ నాయకులు గుంటక నాసర్ రెడ్డి,యర్రా కోటేశ్వరరావు,కాటం కోటిరెడ్డి,తదితరులు గోవిందును పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని తెలిపారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్కు 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఆర్‌డిఓ కె.మాధురి



**తిరువూరు, (రాజధాని వార్తలు):** తిరువూరు మండలంలోని రోలుపడి గ్రామములో ఈరోజు పొలం పిలుస్తోంది కార్యక్రమం లో రైతులు మరియు విద్యార్ధులతో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారి కుమారి కె.మాధురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మొదటగా గ్రామ పంచాయితీ కార్యలయములో రైతులతో ఉద్యానవన పంటలు, సేంద్రియ ఎరువులు వాడకం వాటి ఆవశ్యకత మరియు ప్రభుత్వం నుండి రైతులకు రాయితీ ద్వారా అందించే వ్యవసాయ పరికరాలు, పలు యంత్రాలను మరియు డ్రోన్‌లను రైతులు ఉపయోగించుట విషయమై రైతులకు అవగాహన కల్పించారు. తదుపరి మండల పరిషత్ పాఠశాల విద్యార్ధులతో కలిసి రోలుపడి గ్రామములో వ్యవసాయ క్షేత్రంలో వరి నాట్లు వేయుచున్న పొలాలను సందర్శించి విద్యార్ధులతో వ్యవసాయం యొక్క ఆవశ్యకత మరియు రైతులతో వారి కష్ట నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు తహసిల్దార్ ఉదయ భాస్కర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి హెచ్.రవిబాబు, మండల వ్యవసాయ అధికారి పి.పద్మ మరియు ఇతర రెవెన్యూ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ద్వారపురెడ్డి పరమేశ్వరావుకు అభినందనలు



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లి జిల్లా కసింకోట మండలం కు చెందిన ద్వారపురెడ్డి పరమేశ్వరావును భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా రెండవసారి నియమితులైనందుకు పరమేశ్వరరావును కసింకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిని చిరంజీవి నీటి సంఘం చైర్మన్ ఉప్పులూరు అప్పలనాయుడు మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకు నాయుడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాకాసి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ముందుగా చిరంజీవి మాట్లాడుతూ మంచి మనసున్నవ్యక్తి. సేవా దృక్పథం గల వ్యక్తి అందరూ బాగుండాలని కోరుకునే మన పరమేశ్వరరావును బిజెపి రాష్ట్ర నాయకులు అందరూ కలిసి అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమించడమం చాలా ఆనందంగా వుంది అని తెలియజేసి సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేసారు. అప్పలనాయుడు మాట్లాడుతూ పరమేశ్వరరావు చేస్తున్నా సేవలు గుర్తించి బీజేపీ ఈయనకు ఇచ్చిన గౌరవం అని తెలియజేసి చేనేత సిడ్డి మేడలో వేసి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.


# గొంతిన శంకర్ ఆధ్వర్యంలో హరిహర వీరమల్లు విజయానికే ప్రత్యేక పూజలు

**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** మన సేనాని, రాష్ట్ర డిప్యూటీ సీఎం, ప్రముఖ సినీ నటుడు కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం విడుదలై భారీ విజయం సాధించాలని వ్యాపార వేత్త, జనసేన నాయకుడు గొంతన శివశంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ర్యాలీ నిర్వహించారు. శాసనసభ్యులు కొణతాల రామ కృష్ణ ఆదేశాలు మేరకు జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ సూచనలతో మండలంలో గల రేబాక గ్రామంలో పోలిపలమ్మ అమ్మవారి గుడి వద్ద బుధవారం 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కరణం నాయుడు, మంత్రి కాసుల నాయుడు, జనసేన నాయకులు జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.



# అగనంపూడి ఫార్మాసిటీ కాలనీ విద్యుత్తు సమస్యలపై ఈఈ ఎస్ రామకృష్ణతో భేటీ అగనంపూడి టిడిపి నాయకులు





**విశాఖ, (రాజధాని వార్తలు):** కసింకోట సర్కిల్ ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణని జీవీఎంసీ 85 వార్డు టిడిపి అధ్యక్షులు కర్రీ దశంధ్ర ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ విశాఖ పార్లమెంటరీ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి డొక్కా రమేష్ కలిసి అగనంపూడి ఫార్మాసిటీ విద్యుత్తు వినియోగదారుల సమస్యలపై చర్చించడం జరిగినది ఆదాని విద్యుత్తు స్మార్ట్ మీటర్లు వేసుకోమని ఒత్తిడి చేస్తున్నారని కావున వాటిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని అగనంపూడి పునరావాస కాలనీలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎప్పటిలో వేస్తారని ఈ మధ్యకాలంలో ఆగనంపూడి పునరావాస కాలనీ శనవాడ గల్లవాని పాలెం ప్రాంతాల్లో రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజామున 4గంటల వరకు విద్యుత్తు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని నూతన విద్యుత్ తో కనెక్షన్లు ఇవ్వడంలో చాలా ఆంక్షలు పెడుతున్నారని గతంలో వలె విద్యుత్తు కనెక్షన్‌లో ప్రజలకి చేరువుగా అందజేయాలని కోరారు. ఫార్మా కాలనీలో నివాసకుల ఇండ్లకు విద్యుత్తు బిల్లు చెల్లిస్తే గొన్నవానిపాలెం పేరు మీద బిల్లులు చెల్లిస్తున్నారని ఇది రెండు మండలాల్లో సమస్యగా ఉన్నదని దాన్ని సరితూద్దాలని కోరారు. అగనంపూడి ఏరియా ఆసుపత్రికి సబ్ స్టేషన్ నుండి ప్రత్యేకమైన లైను ఇవ్వాలని అడగడం జరిగినది. అగనంపూడికి విద్యుత్ స్టాఫ్ తక్కువగా ఉన్నారని రెండు సంవత్సరాలగా అగనంపూడి ప్రాంతానికి సీనియర్ లైన్స్ ఇన్స్పెక్టర్ లేకపోవడం వల్ల స్థానిక విద్యుత్ సమస్యలు పరిష్కారంలో జాప్యం జరుగుతుందని కావున సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్‌ని వెయ్యవలసిందిగా అడిగారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్తు విద్యుత్తు వినియోగదాలకు మెరుగైన సేవలు అందించడమే మా ధ్యేయం అని అగనంపూడి పునరావాస కాలనీలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు ఎస్టిమేషన్ పంపించామని వీడ్కో దువ్వాలో రెండు సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని వాటి నుండి అగనంపూడికి ఒక లైన్ తీసుకుంటామన్నారు. స్మార్ట్ మీటర్స్ సోలార్ మై త్వరలో అగనంపూడిలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని అన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan